www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 347 బుధవారం, ఆగస్టు 27, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులకు. ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు యాజమాన్యం తరపున వినాయక చవితి శుభాకాంక్షలు మీకు మీ కుటుంబాలకు ఆ వినాయకుని ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటూ...

**గమనిక :-**

పండుగ సంధర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపు ( గురువారం ) పత్రిక వేలువడదు. తిరిగి పునర్ధర్శనం శుక్రవారం

- ఎడిటర్ -

## ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి

# మారుతి

తొలి ఇవి- విటారా

ఉత్పత్తి ప్రారంభం

వంద దేశాలకు ఎగుమతి

లక్ష్యంగా ఉత్పత్తులు

గుజరాత్ హన్సల్‌పూర్

ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ



2లో



# గవర్నర్లకు విచక్షణాధికారం

**ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు**

**ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం**

న్యూఢిల్లీ, ఆగస్టు 26: గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మిగతా2లో...

## స్థానిక ఎన్నికలపై


# కసరత్తు




**ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్**

**28లోపు ముసాయిదా జాబితా ప్రకటన**

హైదరాబాద్, ఆగస్టు 26: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు మిగతా2లో...



# జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

**ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత**

హైదరాబాద్, ఆగస్టు 26: జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన మిగతా2లో...

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



హైదరాబాద్, ఆగస్టు 26: ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ మిగతా2లో...

## నేడు ఖైరతాబాద్ వినాయకుడికి

# ప్రాణప్రతిష్ఠ

**● మట్టితో పాటు సంప్రదాయ రంగులు ● నేడు పూజలతో అంకురార్పణ**



హైదరాబాద్, ఆగస్టు 26: వినాయకచవితి అనగానే ఖైరతాబాద్ గణేషుడే గుర్తుకు వస్తాడు. ఈసారి కూడా ఖైరతాబాద్ వినాయకుడు సర్వాంగ సుందరంగా ముస్తాబ య్యాడు. భారీ గణపతిని మట్టితో చేశారు. గణేష్ విగ్రహం తయారీ పూర్తి అయింది. ఏటా హైదరాబాద్‌లో ఎటు చూసినా వినాయకచవితి సందడే కనిపించేది. వినాయక చవితి అంటేనే బోలెడంత జోష్ ఉండేది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. గల్లీ గల్లీలోనూ ఎక్కడ చూసినా గణపయ్య పేరే వినిపించేది. హైదరాబాద్‌లో వినాయక చవితి పండగ ప్రత్యేకతే వేరు. విగ్రహం ప్రతిష్టా పన దగ్గర నుంచీ నిమజ్జనం వరకూ అంతా భక్తి భావంతో ఉప్పొంగిపోతారు. ఘనంగా జరుపుకునేందుకు ఆరాటపడతారు. తమకు తోచిన విధంగా విగ్రాహాలు మిగతా2లో...



# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర


**- పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు**

పాట్నా, ఆగస్టు 26: బీహార్‌లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంక మిగతా2లో...

# భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు

**నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు**

**సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ**




2లో

## విశాఖలో రెండు యుద్ధనౌకలు

# జాతికి అంకితం

**- ఆపరేషన్ సిందూర్ ముగియలేదన్న రాజ్‌నాథ్**

విశాఖపట్నం, ఆగస్టు 26: ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. పాక్ ఉల్లంఘనలరకు పాల్పడితే మరోమారు బుద్ధి చెప్పడానికి సైనిక బలగాలు సిద్దంగా ఉన్నాయని అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి', 'హిమగిరి'లను విశాఖపట్నంలో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. మిగతా2లో...



## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే..

# రాజకీయ సన్యాసం

**ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్**

**ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది**

**మాది నిజంగానే దేవుళ్ల పార్టీ**

**పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్**



కరీంనగర్,ఆగస్ట్26: కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న మిగతా2లో...

# గవర్నర్లకు విచక్షణాధికారం

(మొదటి పేజీ తరువాయి)

మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

(మొదటి పేజీ తరువాయి)

వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని చత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వివరించింది. తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. కాకినాడ, పోలవరం, ఏలూరులో భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టించేందుకు ఆసక్తి చూపిస్తారు. రెండు, మూడు వారాల క్రితం నుంచే వినాయకచవితి ఉత్సవాల కోసం ఏర్పాట్లు మొదల య్యాయి. ఈసారి కూడా గణేష్ పండుగ కోసం ఉత్సాహంగా ఏర్పాట్లు చేసుకు న్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ గణేష్ ప్రత్యేకా కర్షణ. ప్రతి ఏడాది విశేష అలంకరణతో భక్తుల కు దర్శనమిచ్చే ఖైరతాబాద్ గణపతి ఈసారి మరింత శోభాయమానంగా తయార య్యాడు. వినాయకుడిని పూజిస్తే లోకకల్యాణం జరుగుతు ఒదని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని నమ్మకం. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు, సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాలు అందించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందచేశారు.

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివా రం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ.. బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నా యన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నా మన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# విశాఖలో రెండు యుద్ధనౌకలు జాతికి అంకితం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థం ఈ నౌకల సొంతం అని తెలిపారు. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 26:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది.

# ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి మారుతి

- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోదీ





**గాంధీనగర్, ఆగస్టు 26:** భారత ప్రభు త్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీ సుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనొ పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

# భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు

**నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు**

**సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ**



**వాషింగ్టన్, ఆగస్టు 26:** భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రి స్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి.



రోహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్ దినపత్రిక
బుధవారం, ఆగస్టు 27, 2025



# ములుగు జిల్లా రైతు సోదరులకు వ్యవసాయ శాఖ వారి విజ్ఞప్తి

**గత సంవత్సరము ఈ సమయానికి ములుగు జిల్లాలో 10 వేల 20 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేయటం జరుగుతుంది**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 26( పీపుల్స్ న్యూస్):**ఈ సంవత్సరము 10 వేల 720 మెట్రిక్ టన్ను సరఫరా చేయటం జరిగిందని మంగళ వారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సూచనలు మేరకు ములుగు జిల్లాకి 27వ తారీకు నాడు 500 మెట్రిక్ టన్నులు, 31వ తారీకు నాడు మరొక 500 మెట్లు యూరియా సరఫరా చేయబడుతుంది. అదేవిధంగా సెప్టెంబర్ మాసానికి కావలసినటువంటి 4,000 మెట్రిక్ టన్ల ములుగు జిల్లాలో రైతు సోదరులకు సరఫరా చేయుటకు ఏర్పాటు చేయటం జరిగింది. కావున రైతు సోదరులు ఎవరూ కూడా యూరియా కొరకు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాము.

# వుమెన్ బ్లూ కోల్ట్' ప్రారంభం

**జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించిన ఎస్పీ.**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పీపుల్స్ న్యూస్):** భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళ వారం ఉమెన్ బ్లూ కోర్ట్ ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా రూపొందించిన 'వుమెన్ బ్లూ కోల్ట్, కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ఎస్పీ కిరణ్ ఖరే జెండా ఊపి స్కూటీ ర్యాలీకి ప్రారంభ సూచన చేశారు.భూపాలపల్లి పోలీస్ స్టేషన్, కాటారం పోలీస్ స్టేషన్, షీ టీమ్స్ నుండి ఎంపికైన మహిళా సిబ్బందికి స్కూటీ లు కేటాయించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ సంపత్ రావు,కాటారం సబ్-డివిజన్ డీఎస్పీ సూర్యనారాయణ రావు, సిఐలు, ఎస్సైలు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వసతి గృహాల్లో ప్రత్యేక తనిఖీలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



**రేగొండ ప్రతినిధి ఆగస్టు 26 (పీపుల్స్ న్యూస్):**భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని వసతి గృహాల్లో అధికారులు, పోలీసు యంత్రాంగం, క్లస్టర్ లు సోమవారం నుండి ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం తెలిపారు.వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం, సౌకర్యాల కల్పన పట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.విద్యార్థులు ఏ ఇబ్బందులు ఎదుర్కొన్న నిర్భయంగా అధికారులకు తెలియజేయాలని సూచించారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.విద్యార్థుల పై ఉపాధ్యాయులు,వార్డెన్లు కఠినత్వం చూపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు, పోలీస్ అధికారులు వసతి గృహాల్లో మెనూ అమలను పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేస్తూ, విద్యార్థుల ఇబ్బందులను సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు

# ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలి

**అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్**



**అడ్డగుట్ట, ఆగస్టు 26, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అడ్డగుట్ట కార్పొరేటర్ కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ ప్రజలకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణేశులను ప్రతిష్టించి పూజించాలని ఆమె అన్నారు. కలర్స్, కెమికల్స్ తో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవయ్య, రామప్ప, జిహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో శ్రీరంగం ఫౌండేషన్ ముందుంటుంది

**శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, ఆగస్టు 26, (పీపుల్స్ న్యూస్ ) :** సేవా కార్యక్రమాల్లో శ్రీరంగం ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్బీ రోడ్ నెంబర్ 2 , బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలలు యొక్క ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి , సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా వారు వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో మంగళవారం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. :

# సాయుధ దళ కార్యాలయం ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్









**ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్**

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 26(పీపుల్స్ న్యూస్):** వార్షిక తనిఖీలలో భాగంగా ములుగు జిల్లా సాయుధ దళ కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మొదటగా సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం సాయిధ దళ కార్యాలయం పరిసరాల ను, వాటి పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులందరినీ పిలిచి వారు నిర్వర్తిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు.వివిధ కార్యాలయాలు మొత్తం కలియతిరిగి పరిశీలించారు.ఆయా కార్యాలయాలకు వెళ్ళి రికార్డులను పరిశీలించి, ఆయా కార్యాలయాలలో పనిచేసే అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు. బిడి టీం కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో ఉన్న అత్యాధునిక పరికరాల గురించి, వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. బీడీ టీం సభ్యులు తమ విధులలో ఎల్లవేళలా అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు.మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం ను సందర్శించి, అందులో పనిచేసే అధికారులు సిబ్బంది గురించి వివరాలు ఆరా తీశారు. జిల్లాకు కేటాయించిన వాహనాల గురించి, వాటి పనితీరుపై సమీక్ష చేశారు.సిబ్బది ప్రతీ ఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యొక్క వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.ఇట్టి తనిఖీలో అడిషనల్ ఎస్పీ సదానందం, ఆర్ ఐ లు స్వామి, సంతోష్, వెంకటనారాయణ,తిరుపతి,ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (పీపుల్స్ న్యూస్):**వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్చత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, కాలుష్య నియంత్రణ మండలి ఏ ఈ ఎం సుభాష్ నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదు

**రాచకొండ సిపి జి.సుధీర్ బాబు..**





**రాచకొండ, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 26, (పీపుల్స్ న్యూస్ ) :** బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ. వారిని,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు.రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు మంగళవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 152 (మేజర్స్-73 ,మైనర్స్-79) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్బి నగర్ సీపీ క్యాంపు కార్యాలయంలో (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు)లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల తేదీ 1 నుండి 15 తేదీ వరకు 205 పిర్యాదులు అందినాయని తెలిపారు. ఫోన్ల ద్వారా వేదించినవి -33 , సోషల్ మీడియా ద్వారా వేదించినవి-78 , నేరుగా వేదించినవి %-% 94.వాటిలో క్రిమినల్ కేసులు-3, పెట్టి కేసులు-51, 100 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషారాణి తెలిపారు.మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేదిస్తున్న వ్యక్తి అరెస్టు షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు, మైనర్ బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. వారి ఇంటికి దగ్గరలో నివాసమండే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేనప్పుడు మైనర్ బాలిక దగ్గరికి వచ్చి శారీరక వేధింపులకు గురిచేసేవాడు అంతే కాకుండా మైనర్ బాలిక ఫోన్ నెంబర్ తీసుకొని అసభ్యమైన మెసేజెస్, మర్ఫింగ్ ఫోటోస్ పంపుతూ , ప్రేమించమని లేదంటే అందరికీ పంపుతానంటూ వేదిస్తూన్నాడు. ఇట్టి విషయంపై మైనర్ బాలిక తల్లిదండ్రులతో షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. వేదింపులకు గురిచేస్తున్న వ్యక్తి అరెస్టు :ఒక మహిళ కు ఆమెతో పాటు పని చేసే వ్యక్తితో గత కొంత కాలంగా పరిచయం ఉంది. ఆమెతో తరచుగా మాట్లాడుతూ, నిందితుడు ఆమెను పెళ్లి చేసుకుంటానని వేదిస్తూన్నాడు. అట్టి మహిళా తనకు పెళ్లి అయి పిల్లలు ఉన్నారు అని ఎంత చెప్పిన వినకుండా అలాగే వెంటపడేవాడు. దీంతో విసిగిపోయిన మహిళా షి టీమ్ ని సంప్రదించగ నిందితున్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి, నిందితుణ్ణి అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగినది.యువతిని వేదిస్తున్న వ్యక్తి అరెస్టు: ఓ యువతి ఇంజనీరింగ్ కాలేజీ లో చదువుతుంది. ఆమె ఉండే ప్రాంతంలో నివసించే నిందితుడితో పరిచయం ఏర్పడినది. తరచుగా ఆమెతో మాట్లాడుతుండేవాడు. అతనిని ప్రేమించాలని, లేదంటే ఫోటోలు మర్ఫింగ్ చేసి అందరకి పంపుతాను అని బెదిరించేవాడు. అంతే కాకుండా ఆమె చదివే కాలేజీ కి వెళ్ళి , ఆమె ఫోన్ మాట్లాడకపోతే కాలేజీ దగ్గరికి వచ్చి గొడవ చేస్తానని బెదిరించాడు. దీంతో బాదితురాలు ఇట్టి విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపడమైనది. బస్ స్టాండ్ లో న్యూసెన్స్ పోకిరీలు అరెస్టు:యాదగిరి గుట్ట ఓల్డ్ బస్టాండ్ లో న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ యాదాద్రి అక్కడికి చేరుకొని న్యూసెన్స్ చేస్తున్నా యువకులను అదుపులోకి తీసుకొని వారి పై యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. అవగాహన కార్యక్రమాలు :ఈ నెల తేదీ 1 నుండి 15 తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 69 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 12320 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు , జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించారు. మెట్రో-రైల్ డెకాయ్ఆపరేషన్స్: రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (7) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీంని, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆ ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు భోనగిరి, 8712662598, చౌటప్పల్, -8712662599,ఇబ్రహింపట్నం 8712662600, కుషాయిగూడ-8712662601, ఎల్బినగర్ -8712662602, మహేశ్వరం-8712665299, మల్కాజ్గిరి-8712662603, వనస్థలిపురం-8712662604, యాదాద్రి-8712665300 లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషా రాణి, ఇన్స్పెక్టర్లు ఎం.ముని, జి. అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు , షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యలకు ఎట్టకేలకు ఉపశమనం



**కూకట్ పల్లి, ఆగస్టు 26, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రశాంత్ నగర్ ఐడిఏ, రాజీవ్ గాంధీ నగర్, శ్రీ శ్రీ నగర్ వంటి కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ ఫారూఖీ చొరవతో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను సోమవారం ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలోని 33/11 కేవీ సబ్-స్టేషన్‌లో కొత్తగా 16 ఎంవీఏ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. డీఈ బోయిన్పల్లి గోపాలరావు ఇచ్చిన సమాచారం మేరకు, ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వల్ల వేలాది మంది ప్రజలకు, వ్యాపార సంస్థలకు నిరంతరాయంగా, స్థిరమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్ కార్యక్రమానికి ఎస్ఈ సికింద్రాబాద్- గోపయ్య,ఎస్ఈ స్కాడా సర్కిల్- దిలీప్‌కుమార్, డీఈ బోయిన్పల్లి గోపాలరావు, ఏడిఈ రంగారెడ్డి సతీష్ బాబు, డీఈ లైన్లు, డీఈ ఎంఆర్టీ, ఏడీలు, ఐడీపీఎల్ ఏఈలు, ఇంజనీర్లు, సిబ్బంది హాజరయ్యారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడంలో ఈ అప్‌గ్రేడ్ ఒక కీలక అడుగు అని ఏఈ అక్బర్ పేర్కొన్నారు.

# పేద ప్రజలపై మోపిన అధిక ఆస్తిపన్ను ,పెనాల్టీలను మాఫీ చేయాలి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 26, (పీపుల్స్ న్యూస్ ) :** పేద ప్రజలపై మోపిన అధిక ఆస్తిపన్ను ,పెనాల్టీలను మాఫీ చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ , గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లను కలుసుకుని, పేద ప్రజలపై అధిక ఆస్తిపన్ను రూపంలో ఆర్థిక భారాన్ని మోపవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జంట సర్కిళ్ల పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ వంటి బస్తీలు, స్లమ్ములు, 60 గజాల గృహవాసాలు ఉన్న పేదవారు నివసించే ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాల ఆస్తిపన్ను వసూళ్లు , విధించిన పెనాల్టీలను రద్దు చేయాలని అధికారులను కోరారు. ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్‌లను ఎమ్మెల్యే కోరారు ఎన్‌టిఆర్ నగర్ వంటి కాలనీల్లో ఇళ్లు చాలాకాలం క్రితమే నిర్మించబడ్డాయని, ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న వారు పేద ప్రజలని ఆయన గుర్తుచేశారు.. ఈ సమస్యపై న్యాయం జరిగేలా జీ.హెచ్.ఎం.సి కమిషనర్ కర్ణన్ తో ఫోన్ ద్వారా మాట్లాడి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు కొలుకుల జగన్, విజయ్ శేఖర్ గౌడ్, మంత్రి సత్య నారాయణ, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, మన్నే రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మన్నే బాలేష్, సత్తి రెడ్డి, సిద్ధికి, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఎన్‌టిఆర్ నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోక్సో కోర్టు సంచలన తీర్పు



**నల్లగొండ, ఆగస్టు 26:** జిల్లా పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చింది. పోక్సో కేసులో తిప్పర్తికి చెందిన మహమ్మద్ ఖయ్యూంను దోషిగా తేల్చింది న్యాయస్థానం. నిందితుడికి 51 ఏళ్ల శిక్ష విధిస్తూ న్యాయమూర్తి రోజారమణి తీర్పు వెల్లడించారు. అత్యాచారం కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో 20 ఏళ్లు, ఎస్సీ ఎస్టీ కేసులో పదేళ్లు, సెక్షన్ 506(మైనర్ బాలికపై బెదిరింపులు) కేసులో మరో ఏడాది శిక్ష విధిస్తూ న్యాయమూర్తి సంచలన తీర్పునిచ్చారు.నిందితుడు ఖయ్యూం 2021లో తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. ఆపై విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. బాధితురాలు కుటుంబ సభ్యుల సహకారంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఖయ్యూంపై రేప్ కేసు నమోదు చేశారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో న్యాయస్థానానికి సరైన సైంటిఫిక్ ఎవిడెన్స్ సమర్పించడంతో నిందితుడు శిక్ష నుంచి తప్పించుకోలేకపోయాడు.

# హైదరాబాద్ ఆర్టీసీ బస్సులో చెలరేగిన మంటలు




**హైదరాబాద్, ఆగస్టు 26:** నగరంలోని మెహిదీపట్నం బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగాయి. ఇంజిన్ భాగంలో ఒక్కసారిగ మంటలు అంటుకున్నాయి. మంటలను గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తం అయ్యాడు. బస్సును పక్కకు నిలిపివేసి.. ప్రయాణికులందరినీ కిందకు దించేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది. బస్సు ముందు భాగం మొత్తం పూర్తిగా దగ్ధం అయిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.ప్రమాదం జరిగిందిలా..మెహిదీపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు.. లింగంపల్లి నుంచి మెహిదీపట్నం చేరుకుంది. అదే సమయంలో బస్సు ఒక్కసారిగా ఆగిపోయింది. దీంతో డ్రైవర్.. బస్సును రోడ్డు పక్కన నిలిపివేశాడు. బస్సును సెల్ఫ్ స్టార్ట్ చేసేందుకు ప్రయత్నించగా స్టార్ట్ కాలేదు. ప్రయాణికులందరూ కిందకు దిగిపోయారు. ఆ తరువాత డ్రైవర్ బానెట్ ఓపెన్ చేసి కేబుల్స్ సరి చేసే ప్రయత్నం చేశాడు. అదే సమయంలో బస్సు ముందు భాగంలో మంటలు చెలరేగాయి. బస్సు ముందు భాగం పూర్తిగా దగ్ధం అయ్యింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది.. ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను పూర్తిగా ఆర్పేశారు. ఆర్టీసీ అధికారులు, పోలీసులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ప్రమాదానికి గల కారణాలను ఆర్టీసీ మెకానికల్ విభాగం సిబ్బంది విశ్లేషిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల వేళ నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్




**హైదరాబాద్, ఆగస్టు 26:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం తన కసరత్తును రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది.అయితే ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని ఎన్నికల సంఘం తెలిపింది.ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.2024, జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువరించింది.మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్.. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది. అనంతరం కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో ఈ బిల్లును అమోదించాలంటూ తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా ఆందోళనలు చేపట్టిన విషయం విదితమే. ఇంకోవైపు ఈ బిల్లు ఆమోదం కోసం అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీతోపాటు బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నాయి.

# రేవంత్ రెడ్డి ప్రవర్తన బాగలేదు : జోగు రామన్న



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్తన ఏమాత్రం బాగలేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. మంగళవారం తెలంగాణభవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా కాళేశ్వరం పాట పాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల దగ్గరకు వెళ్లి కూడా కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారని, నిత్యం కేసీఆర్‌ను తలుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి ప్రవర్తన వల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటుందని జోగు రామన్న మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో కట్టిన భవనాలకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారని, ఆయన కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ ఏమీ లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా విఫలమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

# బండి సంజయ్ వ్యాఖ్యలపై ఎంపీ చామల కిరణ్ కుమార్




**హైదరాబాద్:** కరీంనగర్‌కి వచ్చి కార్పొరేటర్ లాగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఓటు చోరీ గురించి టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడితే దానికి సంబంధం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు చోరీ మీద క్లియర్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. బెంగళూరులో దొంగ ఓట్ల గురించి కూడా చెప్పామని పేర్కొన్నారు. దీనిపైన పార్లమెంట్లో చర్చ చేయాలని పట్టు పట్టామని చెప్పుకొచ్చారు. నిజంగా ఓటు చోరీ జరగకపోతే చర్చ జరపాలి కదా.. ఎందుకు జరపలేదని ఆయన ప్రశ్నించారు. మీరు కూడా హౌస్‌లోనే ఉన్నారు కదా అంటూ బండి సంజయ్‌ని నిలదీశారు. ఒకవైపు చర్చ కోసం తాముబిహార్ రాష్ట్రంలో ఎలాంటి ప్రజా లెక్కలు నిర్వహించకుండా.. మైనారిటీ, క్రిస్టియన్ల ఓట్లని తొలగించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీజేపీకి ఆ ఓట్లు పడవనే వాటిని తీసేశారని ధ్వజమెత్తారు. చర్చ చేస్తే దొంగలేవరో బయటపడుతుందని.. కనీసం చర్చ కూడా చేయకు ండా ఇలాంటి మాటలు మాట్లాడుతారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ ప్రెస్‌మీట్ పెట్టి కేవలం రాజకీయం మాట్లాడిందని ఆరోపించారు. జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఈసీ సమాధానం ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఓటు చోరీ గురించి చర్చ పెట్టకుండా కరీంనగర్ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కాంగ్రెస్‌ని ఓడించాలని ఉద్దేశంతోనే న్యూట్రల్ బాడీని కేంద్రం ఆపరేట్ చేస్తోందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించిన 65 లక్షల ఓటర్ల లిస్టుని వెబ్సైట్లో పెట్టాలని చామల డిమాండ్ చేశారు.

# మహీంద్రా యూనివర్సిటీలో 50 మంది విద్యార్థులకు డ్రగ్స్ పాజిటివ్




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం సృష్టించాయి. 50 మంది విద్యార్థులకు డ్రగ్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. మల్నాడు రెస్టారెంట్ యజమాని ఇచ్చిన సమాచారంతో సోదాలు నిర్వహించిన పోలీసులు.. కిలోన్నర గంజాయి, 47 గ్రాముల ఓజీ వీడ్ స్వాధీనం చేసుకున్నారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని ఇచ్చిన సమాచారంతో మహీంద్రా యూనివర్సిటీలో మంగళవారం నాడు పోలీసులు సోదాలు నిర్వహించారు. శ్రీమారుతి కొరియర్ ద్వారా ఢిల్లీ నుంచి డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు గుర్తించారు. గతంలో నైజీరియన్ నిక్ నుంచి ఎండీఎంఏ కొనుగోలు చేసి.. పలు పబ్‌ల్లో విద్యార్థులు పార్టీలు చేసుకున్నట్లుగా గుర్తించారు. ఈ నేపథ్యంలో డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన విద్యార్థులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు.ఇదిలా ఉంటే హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో సోమవారం డ్రగ్స్ పార్టీ జరుగుతుందన్న సమాచారంతో ఈగల్ టీం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వీళ్లలో మల్నాడు డ్రగ్స్ కేసులో నిందితుడుగా ఉన్న విక్రమ్ కూడా ఉన్నట్లు గుర్తించారు. నిందితుల్లో రాజమండ్రి డిప్యూటీ తహశీల్దార్ మణిదీప్ కూడా ఉండటం గమనార్హం. వీరి నుంచి 20 గ్రాముల కొకైన్, 4 గ్రాముల ఎండీఎంఏ, 20 ఎక్స్‌టీసీ పిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో వీరు బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చినట్లుగా తెలిసింది.

# సీఎం రేవంత్‌రెడ్డి సోయి లేకుండా మాట్లాడుతున్నారు : దేవీప్రసాద్



**హైదరాబాద్ :** కేసీఆర్‌ను తాము తెలంగాణ తొలి సీఎంగా మాత్రమే చూడటం లేదని, ఆయన గొప్ప ఉద్యమకారుడని బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ అన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను మానవ మృగమని అనడం దారుణమని, సీఎం రేవంత్ రెడ్డి సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఎన్నడూ తెలంగాణ ఉద్యమంలో లేదని, రేవంత్ కేసీఆర్‌పై వాడిన భాషను ఒక ఉద్యమకారుడిగా తాను ఖండిస్తున్నానని అన్నారు.రేవంత్ రెడ్డి కొందరు ఉద్యమకారులను అడ్డుపెట్టుకుని కేసీఆర్‌పై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని దేవీప్రసాద్ విమర్శించారు. కేసీఆర్ పాలనలో లోపాలు ఉంటే ప్రశ్నించవచ్చని, కానీ ఉద్యమకారుడు కేసీఆర్ గురించి తెలంగాణ గడ్డ మీద అనుచితంగా మాట్లాడితే సహించేది లేదని అన్నారు. కేసీఆర్‌ను సీఎం తిడుతుంటే చప్పట్లు కొట్టేవారు ఉద్యమకారులు కానే కారని వ్యాఖ్యానించారు.ఉస్మానియా అనేక భావజాలాలు వికసిల్లిన యూనివర్సిటీ అని, అలాంటి యూనివర్సిటీ వేదికగా సీఎం పిచ్చి మాటలు మాట్లాడతారా..? అని దేవీప్రసాద్ మండిపడ్డారు. యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు చూసి కూడా సీఎం రేవంత్ రెడ్డికి వారిని ఆదుకోవాలని లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి బీఆర్ఎస్ ప్రశ్నించడం ఆపదని అన్నారు.

# అంతర్ జిల్లా మేకల దొంగల ముఠా అరెస్ట్

**- రూ.2.40 లక్షల నగదు, 22 గొర్రెలు, 8 కార్లు సీజ్**
**- వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్**




**నీలగిరి, ఆగస్టు 26 :** ఖరీదైన కార్లలో రాత్రి సమయాల్లో మేకల దొంగతనాలకు పాల్పడుతున్న 16 మందితో కూడిన నాలుగు అంతర్ జిల్లా దొంగల ముఠాలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.2.46 లక్షల నగదు, 22 గొర్రెలు, రూ.17 లక్షల విలువ గల 8 కార్లను స్వాధీనం చేసుకున్నట్లు వెలడించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత కొంత కాలంగా జిల్లాలో మేకలు, గొర్రెలు వరుసగా చోరీకి గురైతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం సమయంలో శాలిగౌరారం మండలంలోని బైరవోనిబండ క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న సమయంలో అటుగా వచ్చిన షిఫ్ట్ డిజైర్ కారును తనిఖీ చేసేందుకు దగ్గరకు వెళ్తుండగా అందులోని వారు తప్పించుకుని పారిపోయేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. వెంటనే వాహనాన్ని వెంబడించి పట్టుకోగా అందులో ముగ్గురు పురుషులు, ఓ మహిళ ఉన్నట్లుగా తెలిపారు. వారి వేలి ముద్రలను స్కాన్ చేయడంతో సంఘం, వెంకటేశ్, వెంరెడ్డి శ్రీనివాసరెడ్డి, సంపంగి శారద, దాసర్ల వినోద్ కుమార్ అలియాస్ కోటిగా గుర్తించినట్లు తెలిపారు.వీరిపైన గతంలో నల్లగొండ రూరల్, కనగల్, చండూర్, విజయపురి, నార్కట్‌పల్లి, నల్లగొండ 2 టౌన్, మర్రిగూడ, దేవరకొండ, శాలిగౌరారం, నాంపల్లి, మునుగోడు, చింతపల్లి పోలీస్ స్టేషన్లలో మేకల దొంగతనాల కేసులు నమోదై అరెస్టై జైలుకు వెళ్లి వచ్చినట్లు వెల్లడించారు. వీరితో పాటు పరిచయం ఉన్న మరో 12 మందితో కలిసి నాలుగు ముఠాలుగా ఏర్పడినట్లు తెలిపారు. పట్టుబడిన వారు ఒక గ్యాంగ్‌గా వరికుప్పల రవి ఏ చింటూ, గండికోట శివకుమార్, అమ్ములూరి విజయ్, వరికుప్పల రాజు, లింగాల ఆశోక్, ఉండం కళ్యాణి, కొటేశ్ ( లక్ష్మీ, కనుకుల బేబీ, రెండో గ్యాంగ్‌గా వల్లెపు ప్రసాద్, మత్యాల సహదేవ్, మూడో గ్యాంగ్‌గా కోడిసే వంశీ కృష్ణ, కంపాటి హుస్సేన్, కంపాటి అజయ్ కుమార్, మట్టి సురేశ్ నాలుగు గ్యాంగ్‌లుగా ఏర్పడినట్లు తెలిపారు. వీరంతా ఎవరికీ అనుమానం రాకుండా ఖరీదైన కార్లలో వచ్చి పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి సమయాల్లో వచ్చి మేకలు, గొర్రెలను కార్లలో వేసుకుని దొంగతనాలకు పాల్పడేవారన్నారు. విచారణలో వీరంతా జిల్లాలో 15 చోట్ల, రాచకొండ, సైబరాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల పరిధిలో 10 చోట్ల మేకల దొంగతనాలకు పాల్పడినట్టు తేలిందన్నారు. దొంగలించిన మేకలను సంతల్లో అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుండేవారన్నారు. మొత్తం 23 నేరాలకు సంబంధించి 200కు పైగా మేకలు, గొర్రెలు అమ్మినట్లు తెలిపారు. కేసును నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి పర్యవేక్షణలో చేధించారు. డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, నల్లగొండ సీసీఎస్ సీఐలు ఎం.జితేందర్ రెడ్డి. ఎం.నాగభూషణ్, శాలిగౌరారం సీఐ కె.కొండల్ రెడ్డి, నార్కట్ పల్లి సీఐ కె. నాగరాజు, ఎస్ఐలు శివకుమార్, విజయ్ కుమార్, రవి, రవి కుమార్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, వహీద్ పాషా, సూఫీయాన్ అలీ, రామ్ ప్రసాద్, నాగరాజు, సీసీఎస్ కానిస్టేబుల్ అశ్రార్, మహేశ్, సాయి, వెంకట్ రామ్‌ను ఎస్పీ అభినందించారు. వారికి ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేశారు

# మహేశ్వరం మండలం నాగారం భూములపై హైకోర్టు విచారణ



**హైదరాబాద్:** మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామానికి చెందిన వివాదాస్పద భూముల విషయంపై హైకోర్టులో విచారణ జరిగింది. బిర్ల మహేశ్ అనే పిటిషనర్ దాఖలు చేసిన కేసులో ఈ భూములపై ప్రభుత్వ స్పందనను న్యాయస్థానం పరిశీలించింది. సర్వే నంబర్ 194లో 383 ఎకరాలు, 195లో 370 ఎకరాలు ఉన్నాయని హైకోర్టుకు ప్రభుత్వ న్యాయవాది మురళీధర్ రెడ్డి తెలిపారు.అయితే, వీటిలో కేవలం 95.24 ఎకరాలు మాత్రమే నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన భూములన్నీ పట్టా భూములు అని స్పష్టం చేసిన జనరల్ ప్లీడర్, నిషేధిత భూములపై ఇప్పటివరకు ఎలాంటి లావాదేవీలు జరగలేదని కోర్టుకు వెల్లడించారు. కానీ, పిటిషనర్ బిర్ల మహేశ్ తన పిటిషన్‌లో, నిషేధిత భూములకు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పట్టాలు ఇచ్చారంటూ ఆరోపించారు.ఈ క్రమంలో పట్టాలు మంజూరు చేసిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోర్టును కోరారు. పరిస్థితిని పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, ఈ కేసులో ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేశారు.

# సిట్ విచారించిన 300 మందిలో ఏ ఒక్కరూ నాకు తెలియదు



**విజయవాడ:** ఏసీబీ కోర్టులో లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాపారవేత్త రాజ్ కసిరెడ్డి తనపై నమోదైన కేసును ఖండిస్తూ వివరణ ఇచ్చారు. కస్టోడియల్ విచారణ అని సిట్ తనన్ను అరెస్టు చేసిందన్నారు. లిక్కర్ స్కామ్ కేసులో తన పాత్ర ఎక్కడా లేదని, తన తప్పు లేకపోవడంతో తప్పు చేసినట్లుగా ఆధారాలు సృష్టించారని రాజ్ కసిరెడ్డి ఆరోపించారు. తనపై ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా లేదని, గతంలో కూడా ఏ కేసులోనూ తాను అరెస్టు కాలేదని స్పష్టం చేశారు.రూ.11 కోట్లు నావే అయితే నా వేలిముద్రలు ఉంటాయి కదా? రూ.11 కోట్లు క్యాష్ ఒకే వ్యక్తి దగ్గర ఉంటాయా? అని ప్రశ్నించారు. సిట్ అధికారులు సినిమా స్టోరీల కంటే ఎక్కువ కథలు చెబుతున్నారన్నారు. సిట్ విచారించిన 300 మందిలో ఏ ఒక్కరూ కూడా తనకు తెలియదని చెప్పారు. ఎవరో ఒక ఐదుగురిని విచారణ చేసి నేను తెలుసా అని మీరే అడగండని కోరారు. ఈ కేసులో చాలా మంది పేర్లు తాను తొలిసారిగా వింటున్నట్లు తెలిపారు.

# పశ్చిమగోదావరి కలెక్టరేట్ నిర్మాణంపై రఘురామ క్లారిటీ



**పశ్చిమగోదావరి, ఆగస్టు26 :** భీమవరం వేరు, ఉండి వేరుగా తాను చూడటం లేదని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుస్పష్టం చేశారు. కొంత మంది సంకుచిత స్వభావంతో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.(మంగళవారం) పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నిర్మాణంపై రఘురామకృష్ణరా జు మాట్లాడారు.నూతన పశ్చిమగోదావరి జిల్లా ఏర్పడ్డాక కలెక్టరేట్ ఆఫీస్ అద్దె భవనంలో కొనసాగుతోందని తెలిపారు. మార్కెట్ యార్డులో కలెక్టరేట్‌కు స్థలం ఇచ్చారని.. అది ముందుకు వెళ్లలేదని క్లారిటీ ఇచ్చారు. రూ.100 కోట్లు పెట్టి స్థలాన్ని ప్రభుత్వం కొన్నదని.. ఇప్పుడు కలెక్టరేట్ కట్టడం కష్టమని చెప్పుకొచ్చారు. పెద అమిరం గ్రామాన్ని భీమవరం మున్సిపాలిటీలో కలపడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు రఘురామకృష్ణరాజు.కలెక్టర్ ఆఫీసుకు రూ.70 కోట్లు అయితే.. రూ.35 కోట్లు ప్రభుత్వం, మరో రూ.35 కోట్లు తాము సమకూర్చామని రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కలెక్టర్ ఆఫీసు నిర్మించాలని అనుకుంటున్నామని వెల్లడించారు. మండలి చైర్మన్ ఇరిగేషన్ భూమి అని అన్నారని.. తాను సంకుచిత భావం లేకుండా జిల్లా అంతా ఒక యూనిట్‌గా భావిస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో శంకుస్థాపనకు రావాలని సీఎం చంద్రబాబు నాయుడును కోరానని గుర్తుచేశారు. కలెక్టరేట్‌కు తాను స్థలాన్ని సమకూర్చానని.. సగం ధనాన్ని ఇస్తానని తాను మాట ఇచ్చానని రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు.

# ఐఏఎస్ శ్రీలక్ష్మి ఎవరి వల్ల జైలుకెళ్లిందో గుర్తులేదా భూమనపై బీజేపీ నేత ఫైర్



**అమరావతి:** ఐఏఎస్ శ్రీలక్ష్మిని అవినీతి అనకొండ అంటూ పరోక్షంగా వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మహిళపై ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారా అని మండిపడ్డారు. ఐఏఎస్ శ్రీలక్ష్మి ఎవరి వల్ల జైలుకు వెళ్లిందో తెలియదా అని ప్రశ్నించారు.టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇప్పుడు రాజకీయ నిరుద్యోగిగా మారారని భానుప్రకాశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత నుంచి ఆయన మానసిక పరిస్థితి సరిగ్గా లేనట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఓ మహిళా అధికారిణి పై ఇలాంటి భాషలో మాట్లాడటం సరికాదని హితవు పలికారు. అసలు ఆమె ఎవరి కారణంగా జైలుకు వెళ్లాల్సి వచ్చిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసుని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే శ్రీలక్ష్మీ పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహించారని గుర్తుచేశారు. టీడీఆర్ బాండ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయన్నది నిజం కాదా అని ప్రశ్నించారు.శ్రీలక్ష్మి గురించి భూమన ఏమన్నారంటే..అవినీతిలో అనుకొండ అయిన ఓ అధికారిణి గతంలో మంత్రులను కూడా పూచికపుల్లల్లా చూసిందని ఐఏఎస్ శ్రీలక్ష్మిని ఉద్దేశించి భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. తన శాఖకు సంబంధించిన మంత్రులను లెక్క కూడా చేయలేదని తెలిపారు. డబ్బు సంపాదనే తప్పు.. ఏ నైతిక విలువ లేని మనిషి అని మండిపడ్డారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఓ తాటకిలా కింది అధికారుల పట్ల ఆమె వ్యవహరించేవారని విమర్శించారు.

# ఆమె అవినీతి అనకొండ ఐఏఎస్ శ్రీలక్ష్మీపై భూమన పరోక్ష విమర్శలు




**తిరుపతి:** సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మీపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి పరోక్షంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుపతి టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో ఆమె పాత్ర ఉందని తెలిపారు. ఈ కుంభకోణానికి అవినీతిలో అనకొండలాంటి అధికారిణే కారణమని ఆరోపించారు.ఆ ఐఏఎస్ అధికారిణి గతంలో మంత్రులను కూడా పూచికపుల్లల్లా చూసిందని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. తన శాఖకు సంబంధించిన మంత్రులను లెక్క కూడా చేయలేదని తెలిపారు. డబ్బు సంపాదనే తప్పు.. ఏ నైతిక విలువ లేని మనిషి అని మండిపడ్డారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఓ తాటకిలా కింది అధికారుల పట్ల ఆమె వ్యవహరించేవారని విమర్శించారు.తిరుపతిలో రోడ్లు వేస్తున్న సమయంలో టీడీఆర్ బాండ్ల ద్వారా వందల కోట్లు దోచుకోవాలని ఆ అధికారిణి ప్రయత్నించిందని భూమన ఆరోపించారు. అప్పుడు ఆ అవినీతిని అడ్డుకున్నామని తెలిపారు. దీంతో ఇది తట్టుకోలేకనే నెల్లూరు జిల్లా రైతుకు సమాచారం లీక్ చేసి.. రూ. రెండు వేల కోట్లు దోచుకున్నారంటూ ప్రచారం చేయించిందని పేర్కొన్నారు. ఒక్క రూపాయి కూడా తాము అవినీతి చేయలేదని.. అవినీతి ఆరోపణలు రుజువు చేస్తే ఏ శిక్షకైనా రెడీ అని ప్రకటించారు. టీడీఆర్ బాండ్ల విషయంలో ఎలాంటి విచారణకైనా సిద్ధమని స్పష్టం చేశారు.ఆ ఐఏఎస్ అధికారిణి 35 ఏండ్లలోనే రూ.వందల కోట్లు లూటీ చేసిందని భూమన ఆరోపించారు. రోజూ లక్షన్నర చీర కట్టే ఆ అవినీతి అధికారిణి జీతమెంత అని ప్రశ్నించారు. ఆమె దగ్గర వేల రూపాయల విలువ చేసే 11 విగ్గులు ఉన్నాయని చెప్పారు. నీతిగా నిజాయితీగా ఉండే తనపై కక్షగట్టి అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. 21 మాస్టర్ ప్లాన్ రోడ్లు వేసి తిరుపతిని అభివృద్ధి చేశామని తెలిపారు.

# ప్రపంచానికి అనుగుణంగా మారండి బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు




**అమరావతి:** రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు.231 ఎస్ఎల్ బీసీలో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సమీక్ష చేసిన సీఎం.. వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రపెన్యూర్ కార్యక్రమం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా మారుతున్నాయని చెప్పారు.తీరు మార్చుకోండి ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్ పుట్ ఇవ్వాల్సి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని చెప్పుకొచ్చారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు.కొత్త ఆవిష్కరణల దిశగా..అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజా ప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

# ఆ పింఛన్ల కొనసాగింపుపై కీలక ఆదేశాలు




**అమరావతి:** అర్హులైన వారందరి పింఛన్లు కొనసాగించాలని సీఎం నారా చంద్రబాబునాయుడు.. అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 18 వేల మందికి పెన్షన్ నిలిపేయడంపై ఏబీఎన్, ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అర్హత ఉన్న పెన్షన్లను తొలగించేందుకు నోటీసులు ఇచ్చారని ఏబీఎన్ లో కథనాలు వెలువడ్డాయి. తమ పెన్షన్ నిలిపేశారంటూ పెద్ద ఎత్తున ఏబీఎన్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు. వచ్చిన నోటీసులను కూడా ఏబిఎన్‌కు పంపించారు. దీనిపై ఏబీఎన్, ఆంధ్రజ్యోతిలో కథనాలు ప్రసారమయ్యాయి. 18 సంవత్సరాలలోపు పిల్లలకు వైకల్యం ఉంటే. వారికి అధికారులు తాత్కాలిక దివ్యాంగుల సర్టిఫికేట్ ఇచ్చారు. 18 సంవత్సరాలలోపు శరీరంలో మార్పులు వస్తాయని.. అందువల్ల వారికి తాత్కాలిక సర్టిఫికెట్ ఇవ్వాలన్న కేంద్ర మార్గదర్శక సూత్రాల ప్రకారం తాత్కాలిక సర్టిపికేట్ ఇచ్చిన 18 వేల మందికి అధికారులు పెన్షన్లు నిలిపివేశారు.ఈ మేరకు వారికి నోటీసులు జారీ చేయడంతో దివ్యాంగులు గగ్గోలు పెట్టారు. ఏబీఎన్ కథనాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకున్నారు. తాత్కాలిక సర్టిఫికేట్లు ఉన్నవారందరికీ పెన్షన్లు కొనసాగిం చాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అంతక ముందు ఇచ్చిన నోటీసులను ఉపసంహరిం చుకున్నట్లు, పెన్షన్ కొనసాగిస్తున్నామంటూ దివ్యాంగులకు ఏపీ సెర్ప్ నుంచి మెజేస్‌లు వచ్చాయి. పెన్షన్ తొలగింపునకు నోటీసులు ఇచ్చిన 80 వేలమందిలో కూడా అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలన్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కథనాలతో సీఎం ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి స్వయంగా పరిశీలిస్తున్నామని, నిజంగా అర్హులైతే వారి పెన్షన్‌ను పునరుద్ధరిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాలతో ఏపీ ప్రభుత్వం అలర్ట్



**విశాఖపట్నం, ఆగస్టు26 :** బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అల్పపీడనం ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు కురుస్తాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల వర్షాలు కురుస్తోండటంతో హోం మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని మార్గనిర్దేశం చేశారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలపై అలర్ట్.శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలపై అధికారులను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరెడ్డిలతో ఫోన్‌లో మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున సముద్రంలో వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచించారు మంత్రి అచ్చెన్నాయు డు.ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. భారీ వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి మార్గనిర్దేశం చేశారు. విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు వర్షాభావ పరిస్థితిని అంచనా వేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.


# లిక్కర్ స్కామ్‌లో నిందితులకు మళ్లీ రిమాండ్ పొడిగింపు




**విజయవాడ, ఆగస్టు 26:** మద్యం కుంభకోణం కేసులో నిందితులకు రిమాండ్ల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో 12 మంది నిందితులకు సెప్టెంబర్ 3వ తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. ఈ మేరకు ఏసీబీ కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రిమాండ్ పొడిగించిన నేపథ్యంలో 12 మంది నిందితులను వివిధ జైళ్లకు పోలీసులు తరలిస్తున్నారు. ఈ కేసులో వైసీపీ ఎంపీ పి. మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. మిగిలిన 9 మంది నిందితులను విజయవాడ జైలుకు... అలాగే మరో ఇద్దరు నిందితులను గుంటూరు జైలుకు పోలీసులు తరలించారవరోవైపు ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు రాజ్ కసిరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమోదైన కేసును ఆయన ఖండించారు. కస్టోడియల్ విచారణ అని సెట్ తనను అరెస్ట్ చేసిందని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో తన పాత్ర ఎక్కడా లేదని పేర్కొన్నారు. తన తప్పు ఎక్కడా లేకపోయినా.. ఆధారాలు సృష్టించారని రాజ్ కసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కానీ.. ప్రస్తుతం కానీ ఇప్పటి వరకు తనపై ఒక్క కేసు కూడా లేదని గుర్తు చేశారు. ఈ ఒక్క లిక్కర్ కేసులో తప్పించి.. ఇప్పటి వరకు తాను అరెస్ట్ కాలేదన్నారు.అయితే హైదరాబాద్, శంషాబాద్‌లోని విల్లాలో లభ్యమైన రూ. కోట్లు తనవైతే.. వాటిపై తన వేలి ముద్రలు ఉంటాయని వివరించారు. అయినా అంత సొమ్ము ఒకే వ్యక్తి వద్ద ఉంటుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఈ మద్యం కుంభకోణంలో సిట్ విచారించిన 300 మందిలో ఏ ఒక్కరూ తనకు తెలియదన్నారు. ఈ 300 మందిలో ఒక ఐదుగురిని విచారించి.. వారికి తాను తెలుసేమో మీరే అడగండని తెలిపారు. ఈ కేసులో చాలా మంది పేర్లు తాను తొలిసారిగా వింటునానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. ఇంకోవైపు.. మద్యం కుంభకోణంలో కీలక ఆధారాలు లభ్యం కావడంతో.. ప్రధాన నిందితుల్లో ఒకరైన రాజ్ కసిరెడ్డి ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రంగం సిద్ధం చేసింది. మద్యం విక్రయాలతో వచ్చిన ఆదాయంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని భారీగా భూములను రాజ్ కసిరెడ్డి కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. వాటిని సైతం జప్తు చేసేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది.

# ఆడుదాం ఆంధ్రాకు రూ.119కోట్లు దారపోశారు

- 29న స్పోర్ట్స్ అకాడమీలపై ప్రకటన
- శాప్ చైర్మన్ రవినాయుడు




**తిరుపతి:** వైసీపీ పాలనలో ఆడుదాం ఆంధ్రా పోటీలకు రూ.119 కోట్లు కేటాయించి, దుర్వినియోగం చేశారని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆరోపించారు. నిధులు పూర్తిగా పక్కదారి పట్టినట్లు విచారణలో తేలిందని అన్నారు. అమరావతి చాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీలలో భాగంగా సోమవారం ఉదయం ఎస్వీక్యాంపస్ హైస్కూల్ మైదానంలో విలువిద్య పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో క్రీడా అకాడమీలు రద్దు చేసిందని, వాటిని మళ్లీ ప్రారంభిస్తామని, క్రీడా పాఠశాలల సంఖ్య పెంచుతామని, ఇంటర్ వరకు మంచి శిక్షణ ఇవ్వడానికి కృషి చేస్తామని వివరించారు అమరావతి చాంపియన్‌షిప్‌లో పది క్రీడాంశాల్లో పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. కేవలం రూ.కోటిన్నర నిధులతో క్రీడాకారులకు నాణ్యమైన పరికరాలు, సదుపాయాలు కల్పించామన్నారు. జాగ్రత్తపడ్డామన్నారు ప్రతి జిల్లాలోనూ క్రీడాకారులను గుర్తించి జోనల్, రాష్ట్రస్థాయి వరకు తెచ్చామని, విజేతలకు సీఎం చంద్రబాబు చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేస్తామని అన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా జాగ్రత్తపడ్డా మన్నారు. ఒలింపిక్స్‌లో ఆంధ్రా క్రీడా కారులు మెడల్స్ సాధించాలనే లక్ష్యంతో కార్యాచరణ చేశామని స్పష్టం చేశారు. విజయవాడకు చెందిన విలువిద్య క్రీడాకా రులు కె.ఝాన్సీలక్ష్మి, టి.భువనరాజే శ్వరి, కె.యుక్తశ్రీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఆడే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఇక్కడే గట్టిపోటీ ఎదుర్కొనే అవకాశం లభించిందని, తద్వారా జాతీయ స్థాయి పోటీలు సులభమవుతాయని పేర్కొ న్నారు. సాయంత్రం టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి క్రీడా మైదానాలను సందర్శి ంచారు. క్రీడాకారులతో ముచ్చటిస్తూ చక్కగా రాణించాలని ఆకాంక్షించారు. కాగా ఐదు వేదికల్లో పది క్రీడా పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. మంగళవారం అంతిమ ఫలితాలు రానున్నాయి.

## కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా కాంగ్రెస్ వ్యక్తిగానే మరణిస్తా



**బెంగళూరు:** అసెంబ్లీలో ఒక చర్చ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రార్థనా గీతాన్ని ఆలపించడం చర్చనీయాంశం కావడంతో కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా స్పందించారు. ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతం ఆలాపనపై కాంగ్రెస్ నేతలు, విపక్ష 'ఇండియా' కూటమి పార్టీల మనోభావాలను గాయపరిచి ఉంటే తాను క్షమాపణ చెప్పడానికి సిద్ధమని అన్నారు.మంగళవారంనాడిక్కడ మీడియాతో డీకే శివకుమార్ మాట్లాడుతూ, బీజేపీని విమర్శించేందుకు తాను ఆ పాట పాడానని వివరణ ఇచ్చారు. అయితే కొందరు రాజకీయ ప్రయోజనాలతో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారని చెప్పారు. ఎవరి మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశం తనకు లేదని అన్నారు. అలా ఎవరైనా అనుకుంటే క్షమాపణలు చెబుతానని చెప్పారు. 'నేను తప్పు చేశానని అనుకోవడం లేదు. తప్పు చేశానని ఎవరైనా అనుకుంటే ఇప్పటికీ క్షమాపణ చెప్పేందుకు నేను సిద్ధమే' అని అన్నారు.గాంధీ కుటుంబం, కాంగ్రెస్‌పై తనకు తిరుగులేని నిబద్ధత ఉందని, తన నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరని డీకే స్పష్టం చేశారు. 'గాంధీ కుటుంబం నాకు దైవం. కాంగ్రెస్ వ్యక్తిగానే పుట్టాను. కాంగ్రెస్ వ్యక్తిగానే మరణిస్తాను' అని చెప్పారు. పార్టీలకు అతీతంగా తనకు ఎందరో మిత్రులు, అనుచరులు ఉన్నారని, అందరి మనోభావాలను గౌరవిస్తానని తెలిపారు. తాను ఎవరికన్నా పెద్ద కాదని, కష్ట సమయంలో ఎవరున్నా వారికి అండగా నిలబడేందుకు తాను జీవితాంతం కట్టుబడి ఉంటానని చెప్పారు.అసలేం జరిగిందిచిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటపై ఆగస్టు 21న అసెంబ్లీలో జరిగిన చర్చలో డీకే పాల్గొంటూ, ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతం 'నమస్తే సదా వత్సలే మాతృభుమే'లోని రెండు లైన్స్ ఆలపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంభవించిన తొక్కిసలాట ఘటన వివరాలు తనవద్ద ఉన్నాయని చెబుతూ... ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. దీనిపై బీజేపీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ నేత బీకే హరిప్రసాద్ దీనిపై స్పందించారు. ఉప ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రార్థనా గీతం ఆలపించి ఉంటే.. ఈ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్‌తో సహా అందరికీ చెందినది కాబట్టి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఆయన గీతం ఆలపించి ఉంటే ఆయన క్షమాపణ చెప్పాల్సి ఉంటుందని అన్నారు.

# పదవులపై ఉన్న శ్రద్ధ. ప్రాజెక్టులపై లేదు


**- టీబీ డ్యాం భద్రత మరిచిన సిద్దరామయ్య ప్రభుత్వం**

**- ప్రతిపక్ష నాయకుడు అశోక్ మండిపాటు**



**బళ్లారి(బెంగళూరు):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయాలపై, పదవులను కాపాడుకోవడంపై ఉన్న ఆసక్తి రైతులపై కానీ, ప్రాజెక్టులపై కానీ లేదని ప్రతిపక్షనాయకులు అశోక్ మండిపడ్డారు. సోమవారం తుంగభద్ర డ్యామ్‌ను బీజేపీ నాయకుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా అశోక్ మీడియాతో మాట్లాడుతూ సీఎం సిద్దరామయ్యకు పదవిని కాపాడుకునేందుకే సమయం సరిపోలేదని, రైతుల బాగోగులు మరిచే పోయారన్నారు.దీనికి ప్రధాన ఉదాహరణ టీబీ డ్యాం పరిస్థితేనన్నారు. గతేడాది క్రస్ట్‌గేటు కొట్టుకుపోయి రైతులు ఎంతో ఆందోళనకు గురయ్యారని, ప్రబుత్వం అప్పుడు హడావుడి చేసిందే కానీ తర్వాత డ్యామ్ భద్రతపై దృష్టి పెట్టింది లేదన్నారు. ఎందరో రైతులకు జీవనాడి అయిన తుంగభద్రను విస్మరిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని గేట్లను మార్చి డ్యామ్‌ను కాపాడాలన్నారు.నవంబర్‌లో రాష్ట్ర రాజకీయాలు మారనున్నాయని, సీఎం దిగిపోవచ్చున్నారు. పదవులు కాపాడుకునేందుకు అధికార పార్టీ నాయకులు తాపత్రపడుతున్నారే కానీ తుంగభద్ర డ్యాం గురించి, రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. తుంగభద్ర డ్యాం భద్రతపై దృష్టి పెట్టకపోతే కర్నాటక, ఆంధ్ర రెండు రాష్ట్రాల రైతులూ నష్టపోక తప్పదన్నారు. ఇప్పటికి అధికారుల లెక్కల ప్రకారం 140 టీఎంసీల నీరు నదికి వెళ్లాయని, దీని వల్ల ఎవరికి నష్టం అని అన్నారు.హిందూ దేవాలయాలపై కాంగ్రెస్ కుట్ ధర్మస్థల అంశంపై కాంగ్రెస్ వాళ్లు కావాలనే గొడవ సృష్టిస్తున్నారని, ఇది హిందూ దేవాలయాలపై కుట్రేనని ప్రతిపక్ష నేత అశోక్ అన్నారు. హొస్పేట్‌లో టీబీ డ్యాం పరిశీలించిన అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ హిందూ దేవాలయాలే లక్ష్యంగా ఇటీవల సోషల్ మీడియాలో కథనాలు సృష్టిస్తున్నారన్నారు. దీని వెనుక పెద్ద ముఠా పనిచేస్తోందన్నారు. మాస్క్ మ్యాన్ అనన్యభట్ వీరం తా పాత్రధారులు. ప్రభుత్వం ముసుగు వేసుకున్న వ్యక్తి వెనుక ఉందిప్రభుత్వమే అతనికి మద్దతు ఇస్తోందన్నారు. అనామకుడి మాట విని సిట్ ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ముసుగు వేసుకున్న వ్యక్తిని ముసుగు తీయమని తాను గతంలో రెండుసార్లు చెప్పాను. అతను ముసుగు తీసేసి ఉంటే అతను దొంగ అని తెలిసి ఉండేది. అతను మతం మారిన వ్యక్తి అని తెలిసింది. గ్రామం మొత్తం ముసుగు వేసుకున్న వ్యక్తిని ప్రశ్నిస్తున్నారని అశోక్ అన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో రచ్చ చేస్తోందన్నారు.

## అసోంలో తెలుగు వైబ్స్ 'ఆపరేషన్ సిందూర్' థీమ్‌తో 41 అడుగుల గణపయ్య




**అసోం:** అసోంలోని గువాహటి వినాయక చవితి సంబరాలకు సిద్ధమవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' థీమ్ తో 41 అడుగుల గణపయ్య కొలువుదీరనున్నాడు. ఈ విగ్రహాన్ని గువాహటిలో తెలుగు ప్రజలు పెడుతున్నారు. నగరంలోని ఫటాసిల్ అంబారీ వద్ద ఉన్న 41 అడుగుల ఎత్తైన ఈ గణేశ్ విగ్రహం ఈశాన్య ప్రాంతంలోనే అత్యంత ఎత్తైనదిగా నిలవనుంది. గత నాలుగు దశాబ్దాలుగా అసోం తెలుగు అసోసియేషన్, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూత్ క్లబ్?తో కలిసి గణేశ్ చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో గువాహటిలో తెలుగువారు జరుపుకునే వినాయక చవితి వేడుకల ప్రత్యేకతలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.ఉగ్రదాడి మృతులకు నివాళిగా స్పెషల్ థీమ్'ఆపరేషన్ సిందూర్' థీమ్?తో గువాహటిలో తెలుగువారు ఏర్పాటు చేయనున్న గణేశ్ విగ్రహాన్ని చూసేందుకు వేలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని నిర్వహకులు భావిస్తున్నారు. నాలుగు దశాబ్దాల క్రితం ఇక్కడ తొలుత ప్రారంభమైన వినాయక చవితి వేడుకలు, ఇప్పుడు ఘనంగా జరుగుతున్నాయి. గణేశ్ మండపాల వద్ద తెలుగు కుటుంబాలు భక్తి పాటలతో భజనలు చేస్తారు. వివిధ వర్గాల ప్రజలు విఘ్నేషుడి మండపాన్ని చూసేందుకు తరలివస్తుంటారు. అసోంలో తెలుగువారి కుటుంబాల్లో జన్మించిన పిల్లలు తెలుగు భజన పాటలు పాడతారు. పెద్దలు హిందూ పురాణగాథల గురించి వారికి చెబుతారు.'స్వగ్రామానికి వెళ్లిన భావన' "తెలుగువాళ్లు ఆంధ్ర, తెలంగాణ నుంచి వందల మైళ్ల దూరం నుంచి వచ్చి గువాహటిలో నివసిస్తున్నారు. కానీ ప్రతి గణేశ్ చతుర్థికి తెలుగువారు ఒక దగ్గరకు చేరుకుంటారు. వారు స్వగ్రామానికి వెళ్లినట్లు హృదయాలు ఉప్పొంగిపోతాయి. మన కుటుంబాలతో కలిసి పూజలు చేస్తున్నట్లుగా అనిపిస్తుంది" అని అసోం తెలుగు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు తెలిపారు. గణేశ్ చతుర్థి కేవలం ఆచారాల గురించి మాత్రమే కాదన్నారు యువ మండల్ కార్యదర్శి చౌదరి గోవింద. ఇది జ్ఞాపకశక్తి, గుర్తింపు, కృతజ్ఞతకు సంబంధించినదిగా తెలిపారు. "తెలుగు కమ్యూనిటీకి చెందిన పిల్లలు పాఠశాలలో అస్సామీ మాట్లాడవచ్చు. కానీ వారు గణేశుడి ముందు నిలబడినప్పుడు వారు ఎవరో తెలుసుకుంటారు. గణేశుడు విఘ్నాలను తొలగించేవాడు. ఆయన పహల్గాం ఉగ్రదాడిలో మరణించినవారి ఆత్మకు శాంతి, వారి కుటుంబాలకు బలం చేకూర్చుతాడు" అని గోవింద అభిప్రాయపడ్డారు.ఆరు రోజులపాటు వేడుకలుఈ ఏడాది వినాయక చవితి వేడుకలు విభిన్నంగా జరగనున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ థీమ్?తో ఈ ఏడాది పండల్?ను ఏర్పాటు చేయనున్నారు. ఆరు రోజుల పాటు గణేషుడిని మండపంలో ఉంచి, ఆ తర్వాత నిమజ్జం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రూ. 14 లక్షల బడ్జెట్ ఉంది. ప్రతిరోజూ 10,000 మందికి పైగా భక్తులు ఈ వేదికను సందర్శిస్తారని నిర్వహకులు భావిస్తున్నారు.అసోంలో 2లక్షల మంది తెలుగువారుగువాహటిలో సుమారు 10,000 మంది తెలుగు ప్రజలు నివసిస్తున్నారని తెలుగు అసోసియేషన్ కార్యదర్శి కె. శ్రీనివాస్ రావు తెలిపారు. తెలుగు ప్రజలు ఫటాసిల్, ఛంగాగర్, నూన్మతి, బామునిమైదాం, బారువా రోడ్, మాలిగావ్, పాండు, ఉత్తర గువాహటిలో ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం మీద అసోం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల మంది తెలుగు ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. 1960లలో తెలుగు ప్రజలు అసోంకు వలస రావడం ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రధానంగా రైల్వేలు, ఆరోగ్య రంగం, గువాహటి మున్సిపల్ కార్పొరేషన్, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాల కోసం ఇక్కడకి వచ్చారన్నారు. ఆ తర్వాత అనేక తెలుగు కుటుంబాలు ఇక్కడే శాశ్వత నివాసితులుగా మారిపోయానని వెల్లడించారు."నా చిన్నప్పుడు నా తండ్రి 1973లో గువాహటికి వచ్చారు. కాలక్రమేణా మేము దక్షిణాది సంప్రదాయాలను గౌరవించడమే కాకుండా అస్సామీ సంస్కృతిని పాటిస్తున్నాం. మేము అస్సామీ మాట్లాడుతాం. తెలుగును అర్థం చేసుకోగలం. అస్సాం వాసులు, మేము కలిసి ఒకరి పండుగలను ఒకరు జరుపుకుంటాం. మా మధ్య పరస్పర ప్రేమ, సహకారం ఉంది" అని శ్రీనివాసరావు చెప్పారు.తెలుగు ప్రజలకు గణేశ్ చతుర్థి ఒక ఎమోషనల్ గువాహటిలో నివసించే తెలుగు సమాజానికి, గణేశ్ చతుర్థి కేవలం ఒక పండుగ కంటే ఎక్కువ. ఇది జ్ఞాపకాల గుండె చప్పుడు. తమ మూలాల ఉన్నవారిని కలుసుకునేందుకు అరుదైన వేదిక. "మాకు హిందూ విశ్వాసాలపై అపారమైన నమ్మకం. గణేశ్ చతుర్థినాడు భారీ గణేశ విగ్రహాన్ని చూసినప్పుడు అస్సామీ స్నేహితులు మాతో కలిసి గణపతి బప్పా మోరియా అని నినదిస్తారు" అని తెలుగు సమాజానికి చెందిన ఓ వ్యక్తి తెలిపారు.

## చంద్రబాబు నుంచి రేఖా గుప్తా సీఎంలపై జరిగిన దాడులు



**ఢిల్లీ:** ఢిల్లీ సీఎం రేఖా గుప్తా సివిల్ లైన్స్‌లోని తన అధికారిక నివాసంలో 'జన్ సున్ వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఆమెపై ఇటీవలే దాడి జరగడం తీవ్ర కలకలం రేపింది. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన దుండగుడు ముఖ్యమంత్రికి పత్రాలను అందిస్తూ ఆమెపై ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు. అలాగే సీఎంను చెంపదెబ్బ కొట్టి, ఆమెను వెనక్కి తోసేయడానికి యత్నించాడు. తక్షణమే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకొని నిందితుడిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ క్రమంలో కట్టుదిట్టంగా భద్రత ఉండే ఈ ముఖ్యమంత్రిపై దాడి జరగడం ఇదే మొదటిసారినా? దేశంలో ఇప్పటివరకు ముఖ్యమంత్రులపై జరిగిన దాడులు ఎన్ని? ఎవరెవరిపైఅటాక్ జరిగింది? ఆ విషయాలు తెలుసుకుందాం.కేజ్రీకి చెంపదెబ్బ2019 ఏప్రిల్ 5న ఢిల్లీ అప్పటి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్?పై దాడి జరిగింది. న్యూఢిల్లీలోని మోతీ నగర్‌లో ఓపెన్ టాప్ జీపులో రోడ్ షో చేస్తుండగా ఓ దుండగుడు వచ్చి అరవింద్ కేజ్రీవాల్‌ను చెంపదెబ్బ కొట్టాడు. దీంతో ముఖ్యమంత్రి బ్యాలెన్స్ కోల్పోయారు. జీపు నుంచి కింద పడిపోతుండగా మద్దతుదారులు ఆయనను పట్టుకున్నారు. ఈ దాడిలో నిందితుడుని సురేశ్ (33)ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడు కైలాశ్ పార్క్‌లో విడిభాగాల వ్యాపారి అని గుర్తించారు.సీఎం ముఖంపై కారం2018 నవంబరు 20న కేజ్రీవాల్?పై దాడి జరిగింది. అనిల్ శర్మ అనే వ్యక్తి ఢిల్లీ ముఖ్యమంత్రికి ఒక లేఖ అందజేశాడు. ఆ తర్వాత ఆప్ అధినేత పాదాలను తాకడానికి కిందికి వంగాడు. ఆపై వెంటనే తన వెంట తెచ్చుకున్న కారం పొడిని కేజ్రీ ముఖం విసిరాడు. వెంటనే నిందితుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన ఢిల్లీ సచివాలయం లోపల జరిగింది.సీఎంపై షూ విసిరిన వ్యక్తి 2016 ఏప్రిల్ 9వ తేదీన ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా సరి-బేసి పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతున్నట్లు మీడియా సమావేశంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆ సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రిపై వేద్ ప్రకాశ్ అనే వ్యక్తి షూ విసిరాడు. వెంటనే పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత కోర్టులో ప్రవేశపెట్టారు.కేజ్రీవాల్ కారుపై దాడి016 ఫిబ్రవరి 29న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్?పై దాడి జరిగింది. పంజాబ్?లోని లూథియానాలో కేజ్రీవాల్ కారుపై ఇనుప రాడ్లు, కర్రలతో కొందరు దాడి చేశారు.కేజ్రీపై సిరా దాడి2016 జనవరి 17న కేజ్రీవాల్?పై భావన ఆరోరా అనే మహిళ సిరా చల్లి నిరసన తెలియజేసింది. ఢిల్లీలో ఛత్రసల్ స్టేడియంలో సరి-బేసి వాహన విధానం విజయవంతం ప్రజలకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో సీఎం ప్రసంగిస్తుండగా, వేదికకు దగ్గరగా వెళ్లిన భావనపై సిరాతో దాడి చేసింది. ఈ దాడి బీజేపీ కుట్రలో భాగమని ఆప్ అప్పట్లో విమర్శించింది.

## జపాన్‌లో పర్యటించనున్న ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** రెండు రోజుల పాటు జపాన్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. విదేశాంగ శాఖ ప్రతినిధి విక్రమ్ మిశ్రీ ఈ విషయాన్ని ఇవాళ వెల్లడించారు. ఆగస్టు 29వ తేదీన మోదీ జపాన్ వెళ్లనున్నట్లు ఆ శాఖ పేర్కొన్నది. జపాన్ ప్రధాని షిగేరు ఇషిబాతో ఆయన మాట్లాడుతారు. 2014లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 8 సార్లు జపాన్‌కు వెళ్లారు. రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. జపాన్ నుంచి ఆయన నేరుగా చైనాకు వెళ్తారు.విదేశాంగ శాఖ కార్యదర్శి మీడియాతో మిశ్రీ మాట్లాడుతూ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సమావేశాలు జరగనున్నట్లు చెప్పారు. ఆ మీటింగ్‌లకు చెందిన అంశాలను ఫైనలైజ్ చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై అప్‌డేట్స్ ఇస్తామన్నారు. భారత్, జపాన్‌కు క్వాడ్ గ్రూపు దేశాలు కీలకమైనవన్నారు. జపాన్‌లో పర్యటన ముగిసన తర్వాత చైనీస్ పోర్టు నగరం తియాంజిన్‌కు మోదీ వెళ్తారు. అక్కడ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ ఒకటి వరకు జరిగే షాంఘై సహకార సంస్థ మీటింగ్‌కు హాజరవుతారు.

## భారత్ శాంతిని కోరుకునే దేశం : సీడీఎస్ అనిల్ చౌహాన్



**న్యూఢిల్లీ:** భారత్ శాంతిని ప్రేమించే దేశమని, కానీ దాన్ని తప్పుగా భావిస్తే పరిణామాలు వేరేగా ఉంటాయని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. ఎల్లప్పుడూ శాంతివాదులు కాలేమని, అవసరమైనప్పుడల్లా తిరిగి దాడి చేయడానికి దేశం సంసిద్ధంగా ఉంటుందని చెప్పారు. 'మీరు శాంతిని కోరుకుంటే, యుద్ధానికి సిద్ధం' అనే లాటిన్ కోట్?ను ప్రస్తావించారు. ఈ మేరకు మధ్యప్రదేశ్?లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు.వేగంగా, నిర్ణయాత్మకంగా ఉండాలి! భారతదేశ సైనిక శక్తిని పెంపొందించడానికి సన్నాహాల్లో భాగంగా మూడు దళాల మధ్య ఎక్కువ సమన్వయం అవసరమని సీడీఎస్? నొక్కిచెప్పారు. భూమి, సముద్రం, గాలి, సైబర్, అంతరిక్షంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో మన ప్రతిస్పందన ఏకీకృతంగా, వేగంగా, నిర్ణయాత్మకంగా ఉండాలని అన్నారు. భవిష్యత్ యుద్ధభూమి సేవా సరిహద్దులను గుర్తించదని, దీనికి ఉమ్మడి ఆలోచన, ఉమ్మడి ప్రణాళిక అవసరమన్నారు.ఈ సెమినార్ శక్తిని ప్రదర్శించడం గురించి కాదు. భాగస్వామ్య కార్యాచరణ అవగాహనను రూపొందించడం గురించి. కలిసి పోరాడటానికి మాత్రమే కాకుండా కలిసి ఆలోచించడానికి కూడా మనం సిద్ధం కావాలి" అని ఆయన అన్నారు. రణ్ సంవాద్ సైనిక నిపుణులను వ్యూహాత్మక సంభాషణలో ముందుకు తీసుకువస్తుందని తెలిపారు. ఈ కొన్ని ఉమ్మడి సిద్ధాంతాలు, సాంకేతిక దృక్పథం, సామర్థ్య రోడ్‌మ్యాప్ విడుదలవుతుంది.

## ఆప్ మాజీ మంత్రి ఇంట్లో ఈడీ సోదాలు




**ఢిల్లీ:** ఢిల్లీ మాజీ మంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు చేపట్టారు. ఆయన ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆసుపత్రుల నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు జరిగాయి. ఈడీ అధికారులు ఢిల్లీలోని భరద్వాజ్ ఇంటితో పాటు మరో 12 ప్రాంతాల్లో ఏకకాలంలో దర్యాప్తు నిర్వహించారు.ఈ కుంభకోణానికి సంబంధించి ఈ సోదాల్లో కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులను ఈడీ ప్రశ్నించింది. గతంలో కూడా ఈ కేసు విషయంలో పలుమార్లు సోదాలు జరిగాయి. ఈసారి నేరుగా మాజీ మంత్రి నివాసంలోనే సోదాలు చేయడం ఈ కేసులో కీలక మలుపుగా పరిగణిస్తున్నారు. ఆప్ ప్రభుత్వంపై ఈ ఆరోపణలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ కేసుపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు, సోదాలు జరిగే అవకాశం ఉంది. ఈ పరిణామాలు ఢిల్లీ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి.

## ముంబైలో గణేశ్ చతుర్థి సందడి ఆకట్టుకుంటున్న గణనాథులు మీరూ ఓ లుక్కేయండి.



**ముంబై ఆగస్టు 27.** గణేశ్ చతుర్థి. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలకు యావత్ దేశం సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రధాన నగరాల్లో 'జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై..' అంటూ నినాదాలు మార్మోగిపోతున్నాయి. విభిన్న ఆకృతుల్లో కొలువుదీరే వినాయకుల కోసం మండపాలు కూడా సిద్ధమవుతున్నాయి. కొన్నిచోట్ల ఖరీదైన గణేశ్ మూర్తులను ఏర్పాటు చేస్తుండగా.. మరికొన్ని చోట్ల భారీ సెట్టింగ్‌లతో తాత్కాలిక మండపాలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారన్న విషయం తెలిసిందే. అక్కడ కొలువుదీరే గణనాథులు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఆ గణనాథులను మీరూ చూసేయండి మరి..లాల్ బాగ్చా రాజా..ముంబైలో గణేశ్ చతుర్థి అంటే ముందుగా గుర్తొచ్చేది 'లాల్ బాగ్చా రాజా' గణనాథుడు. హైదరాబాద్‌లో ఖైరతాబాద్ మహా గణపతి ఎంత ఫేమస్సో ముంబై వాసులకు ఈ గణనాథుడు అంత ఫేమస్. 1934 నుంచి లాల్‌బాగ్చా మార్కెట్‌లో కొలువుదీరే ఈ గణనాథుడి వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతాయి. సినీ సెలబ్రిటీల నుంచి రాజకీయ నాయకుల వరకూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఈ గణనాథుడిని ఈ ఏడాది కూడా 'లాల్ బాగ్చా రాజా' పూజలకు సిద్ధమయ్యారు.

## ట్రంప్ కుడిచేతిపై మిస్టీరియస్ మార్క్స్



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే పలు ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆయన చేతులపై కమిలిన గాయాలు కనిపించడం ఇటీవలే కలకలం రేపుతోంది. తాజాగా ట్రంప్ కుడిచేతి వెనుక భాగంలో ఓ తెల్లటి మార్క్ కనిపించింది. సోమవారం ఓవెల్ ఆఫీస్ లో జరిగిన సమావేశం సందర్భంగా అది కెమెరాకు చిక్కింది. దీంతో ట్రంప్ ఆరోగ్యంపై ఆందోళన రేకెత్తించింది. ఇది చూసిన ట్రంప్ మద్దతుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ వింత వ్యాధితో బాధపడుతున్నారంటూ వదంతులు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇటీవలే కనిపించాయి. ఆ తర్వాత న్యూజెర్సీలో జరిగిన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ తిలకించేందుకు వచ్చిన ట్రంప్ కాస్త అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కనిపించారు. కాళ్ల వద్ద నరాలు ఉబ్బిపోయినట్లుగా, కుడి చేతిపై పలు చోట్ల వాపు ఉన్నట్లు కెమెరా కంట పడింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ కుడి అరచేతి వెనుక ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆ కమిలిన గాయాన్ని దాచేందుకు అధ్యక్షుడు మేకప్‌తో కవర్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# ప్రకృతి ప్రేమే...వినాయక పూజ !

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానంద పడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత



ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతు లను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడు కోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటా యి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావ రణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

# గాజాలో మానవ కల్పిత క్షామం



లేని కరవును సృష్టించి గాజాను నాశనం చేస్తున్న ఇజ్రాయెల్ దుర్మార్గాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు గట్టిగా ప్రయత్నించక తప్పదు. కొన్ని నెలలుగా గాజాలో సహాయ కార్యక్రమాలు సాగిస్తున్న అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు, సహాయ సంస్థలు, డాక్టర్లు గాజా తీవ్ర దుర్భిక్షం అంచుల్లో ఉందని హెచ్చరిస్తున్నాయి. గాజాలో తిండిలేక ప్రతిరోజూ అనేక వందలాది మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నా, గాజాలో తాండవిస్తున్న తీవ్రకరవు, కాటకాలకు సంబంధించిన హృదయ విదారక కథనాలను పదేపదే ప్రపంచ దేశాలకు గాజా పౌర రక్షణ బృందాలు చాటి చెబుతున్నా ఇజ్రాయెల్ మాత్రం గత 22 నెలలుగా జాతి విధ్వంసక యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ కథనాలన్నీ కేవలం కట్టుకథలుగా తోసిపుచ్చుతోంది. ఇజ్రాయెల్ మిత్ర దేశాలు నామమాత్రపు ఆందోళన వ్యక్తం చేయడం తప్ప మరేమీ చేయడం లేదు. గతవారం ఐక్యరాజ్యసమితి మద్దతు గల ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేస్ క్లాసిఫికేషన్(ఐపిసి) గాజా నగరంలోను, పరిసర ప్రాంతాల్లోనూ మానవ కల్పిత క్షామం తాండవిస్తోందని అధికారికంగా నిర్ధారించింది. పశ్చిమాసియాలో ఇటువంటి పరిస్థితి రావడం ఇదే మొదటిసారి. ఇక్కడ 5 లక్షల మందికి పైగా ఘోరమైన ఆకలితో అలమటిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితి నిపుణులు చెప్పారు. ప్రతి ఐదు కుటుంబాల్లో కనీసం ఒక కుటుంబమైనా తీవ్ర ఆహార కొరతలను ఎదుర్కొంటోందని, అలాగే పిల్లల్లో ప్రతి మూడో పిల్లవాడు లేదా అంతకన్న ఎక్కువ మంది తిండిలేక అలమటిస్తున్నారని ఐపిసి వెల్లడించింది. రోజూ ప్రతి పదివేల మందిలో కనీసం ఇద్దరైనా తిండిలేక దాపురించే రోగాలతో ప్రాణాలు కోల్పోతున్నారని వివరించింది. ఇజ్రాయెల్ ఒక పద్ధతి ప్రకారం అడ్డంకులు సృష్టిస్తున్నందువల్లే పాలస్తీనా భూభాగంలోకి ఆహారం వెళ్లడం లేదని యుఎన్ ఎయిడ్ చీఫ్ ఫ్లెచర్ స్పష్టం చేయడం గమనార్హం. ప్రఖ్యాత సంస్థ ఏదైనా అలాంటి విధ్వంసక నివేదికను వెల్లడిస్తే రణదాహంతో అల్లాడుతున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై ప్రభావం చూపిస్తుందని, అతని హృదయాన్ని ద్రవింప చేస్తుందని భావించడం పొరపాటే అవుతుంది. ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ గాజా సిటీలో ఎలాంటి కరవు లేదని వాదిస్తోంది. యుఎన్ నివేదిక హమాస్ ఉగ్రవాద సంస్థ చెప్పిన అబద్ధాల ఆధారంగా తయారు చేసిందని మండిపడింది. 2007 నుంచి ఇజ్రాయెల్ ముట్టడిలో ఉన్న గాజాలో నిత్యావసరాలు, మరే వస్తువులు ప్రవేశించకుండా ఇజ్రాయెల్ సుదీర్ఘకాలంగా ఆంక్షలు విధించింది. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి చేసిన తరువాత ఆ ఆంక్షలను మరీ కఠినతరం చేసింది. యుద్ధ విరమణ ఒప్పందాన్ని నెతన్యాహు ఉల్లంఘించిన తరువాత 2025 మార్చి 25 న గాజాలో ఎలాంటి నిత్యావసరాలు లేదా వస్తువులు ప్రవేశించకుండా మూడు నెలల పాటు ఇజ్రాయెల్ దిగ్బంధించింది. ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో ఇదివరకు నిర్వహించిన ఆహార పంపిణీ వ్యవస్థకు బదులుగా అమెరికా ఇజ్రాయెల్ సాయంతో ఏర్పాటైన గాజా హ్యూమనిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్ఎఫ్) అనే కొత్త సంస్థ ఏర్పాటైన తరువాత పరిమితంగా ఆహారాన్ని అందించడం జరుగుతోంది. దిగ్బంధంతోపాటు ఆహార పంపిణీపై ఇజ్రాయెల్ నియంత్రణ ఉండడంతో వేలాది మంది ఆకలి మంటలకు బలైపోతున్నారు. జిహెచ్ఎఫ్ కొద్దిగా ఏర్పాటు చేసిన ఆహార పంపిణీ కేంద్రాలకు అన్నార్తులైన పాలస్తీనియన్లు పరుగులు తీస్తుండడం, రద్దీని అదుపు చేయడానికి అన్న సాకున వారిపై ఇజ్రాయెల్ దళాలు, జిహెచ్ఎఫ్ వాలంటీర్లు కాల్పులు జరపడం నిత్యకృత్యమైపోతోంది. గత మే నెల నుంచి 1300 కన్నా ఎక్కువమంది పాలస్తీనియన్లు ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని అంతర్జాతీయ సమాజం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా, తాజాగా కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ అంగీకరించిందని ఖతార్, ఈజిప్టు దేశాలు ముందుకు తీసుకు వచ్చినా, కొత్తగా మళ్లీ నేరాలకు పాల్పడడానికి సిద్ధమవుతున్న రీతిలో గాజా సిటీని పూర్తిగా ఆక్రమించుకోడానికే ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేస్తోంది. గాజా నగరానికి ఉత్తరాన ఉన్న జబాలియాలోని శరణార్థుల శిబిరాలపై ఆదివారం రాత్రంతా దాడులు కొనసాగాయి. వైమానిక దాడులతోపాటు, ట్యాంకులతోనూ విరుచుకుపడుతోంది. గడిచిన 24 గంటల్లో 64 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు. గాజా సిటీలోని నాజర్ ఆస్పత్రిపై సోమవారం జరిపిన దాడుల్లో ముగ్గురు జర్నలిస్టులతోపాటు కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 అక్టోబర్ 7న మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటివరకు 62 వేల మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. లక్షలాది మంది గాయపడ్డారు. 200 మందికిపైగా మీడియా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. గాజా సిటీ లక్షంగా చేపట్టిన ఆపరేషన్‌కు ఇజ్రాయెల్ 60 వేల మందితో రిజర్వు దళాలను రంగం లోకి దింపింది. మొత్తం గాజా స్ట్రిప్‌ను తన ఆధీనం లోకి తెచ్చుకోవాలన్న రణకాంక్షతో ఇజ్రాయెల్ పేట్రేగిపోతోంది. హమాస్‌ను ఓడించి, బందీలను విడిపించేవరకు తాము నిద్రపోయేది లేదని ఇజ్రాయెల్ చెబుతోంది. గాజాలో పాలస్తీనియన్ల జీవితాలను, సమాజాన్ని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టేయాలన్నదే తన ఏకైక లక్షం. రణకాంక్షతో ఇజ్రాయెల్ పేట్రేగిపోతోంది. ప్రపంచ దేశాల సాక్షిగా 2.3 మిలియన్ ప్రజలకు వ్యతిరేకంగా అత్యంత క్రూరమైన నేరాలు సాగుతున్నాయి. ఇకనైనా ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్ దురాగతాలను కొనసాగనీయకుండా నివారించే ప్రయత్రం చేయక తప్పదు.

# ఆధునిక బానిసత్వం అమానవీయం

‘నేను వెయ్యి మంది బానిసలకు విముక్తి కల్పించాను. వారు బానిసలని తెలిస్తే నేను ఇంకా ఎక్కువమందిని విడిపించగలిగేవాడిని’ అని బానిసత్వం నిర్మూలనవాది హ్యారియెట్ టబ్ మాన్ అన్నారు. ఆమె మాటలు ఓ చేదు వాస్తవాన్ని బయటపెడుతున్నాయి. బానిసత్వం చట్టం చేసినంత మాత్రాన అంతరించిపోదు. అజ్ఞానం, భయం, బలహీనత ఉన్న చోట అది కొనసాగుతూనే ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు చట్టబద్ధంగా రద్దు చేసినప్పటికీ, బానిసత్వం మరో రూపంలో వృద్ధి పొందుతూనే ఉంది. వెట్టి చాకీరీ, మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, వలస కార్మికుల నిర్బంధ పని, దుర్వినియోగం రూపంలో సాగుతోంది. ఈ సంకెళ్లు ఇనుప సంకెళ్లు కాకపోవచ్చు. కానీ లక్షలాదిమందిని అలాగే కఠినంగా బంధిస్తున్నాయి. బానిసత్వం గత చరిత్ర అని నమ్మడంలో ప్రమాదకరమైన ఆత్మసంతృప్తి ఉంటుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఐదు కోట్లమంది ఆధునిక బానిసత్వంలో బలవంతపు శ్రమలోనో, బలవంతపు వివాహ వ్యవస్థలోనో చిక్కుకున్నారు. ఈ సంఖ్యే మన భ్రమలను కూప్పకూలుస్తోంది. బానిసత్వం కేవలం పేరు మారింది. కాంట్రాక్టర్లు దీనిని ఉపాధి అంటారు. అక్రమ రవాణాదారులు దీనిని వలస అవకాశాలు అని వ్యవహరిస్తారు. ప్రభుత్వాలు దీనిని అక్రమ చొరబాటుదారులుగా ముద్ర వేస్తాయి. అయినా ప్రాథమికంగా అదే పాత పద్ధతి. గౌరవం ఉండదు, ఎన్నుకునే వీలు ఉండదు, బలవంతంగా సేవ చేయక తప్పదు. ‘జ్ఞానం మనిషిని బానిసగా ఉండడానికి అనర్హుడిని చేస్తుంది’ అని బానిసత్వం నిర్మూలనవాది ఫ్రెడరిక్ డగ్లస్ హెచ్చరించాడు. అయినా నేడు లక్షలాదిమంది కార్మికులకు తమ బానిసత్వాన్ని ప్రశ్నించే జ్ఞానం కానీ, ధైర్యం కానీ లేదు. ముఖ్యంగా వలస కార్మికులు సులక్షంగా చిక్కుతారు. వారికి స్థానిక భాష మాట్లాడడం రాదు. చట్టాలు తెలియవు, మనుగడ సాగించాలంటే పని చేయాల్సిందే. యజమానులు, దళారులు ఈ బలహీనతను ఉపయోగించుకుని వారి జీవితాలను చీప్ లేబర్‌గా ఉపయోగించుకుంటున్నారు. మరో దారుణం ఏమిటం ప్రజాస్వామ్యం, మానవహక్కులు, ప్రపంచ పాలన గురించి గొప్పలు చెప్పుకునే ప్రపంచంలో బానిసత్వం సజీవంగా ఉంది.



స్పష్టంగా కన్పించకపోయినా మరుగున దాగి ఉంది. భారతదేశం ఈ హిపోక్రసీకి అతీతం కాదు. బెంగాలీ మాట్లాడే వలస కార్మికుల దుస్థితి ఇందుకు ఉదాహరణ. వారు పశ్చిమబెంగాల్, అసోం పౌరులైనా, బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన శరణార్థులైనా దాదాపు బంగ్లాదేశ్ చొరబాటుదారులనే ముద్ర వేసేస్తున్నారు. ఈ కార్మికులు వివక్షకు గురవుతున్నారు. వారిని బయటి వ్యక్తులు అని పిలుస్తూ, సమాజం వారి దోపిడీని సమర్థిస్తోంది. ఆ ముద్రపడిన తర్వాత ఈ కార్మికులు, మురికి పనులు, అత్యంత ప్రమాదకరమైన ఉద్యోగాల్లో బలవంతంగా నెట్టివేయబడతారు. భద్రతా పరికరాలు ఉండవు, మురుగునీరు శుభ్రపరచడం, కాంట్రాక్టులు లేకుండానే నిర్మాణ కార్మికులుగా, పెద్దగా వేతనాలు, గౌరవం లేని పని మనుషులుగా పని చేస్తున్నారు. చాలా మందిని ముందే అప్పురూపంలో డబ్బు చెల్లించి బలవంతంగా పనుల్లో చేర్చుకుంటారు. అప్పులు తీరవు, తిరిగి చెల్లించలేరు. అప్పులు పెరిగిపోతూనే ఉంటాయి. నిర్మొహమాటంగా మాట్లాడితే ఇది బానిసత్వం. కార్మికులకు గౌరవం లేకుండా, బలవంతంగా పని చేయించడం, చట్టపరమైన రక్షణ నిరాకరించడం, దీనిని వలసదోపిడీ అని తోసిపుచ్చడం దారుణం. భారతదేశంలో రోహింగ్యాలు, బంగ్లా శరణార్థుల పట్ల వ్యవహిస్తున్న తీరు ఇంకా దారుణం. వారికి దేశం లేదు. ఎదురించే సత్తా, నోరు లేదు. చెత్త ఎరుకోవడం వంటి దిగజారుడు పనులలోకి వారిని నెట్టివేస్తున్నారు. వారి విలువను, వారు ఆర్థిక వ్యవస్థకు చేసే ప్రయోజనంతోనే బేరీజు వేస్తారు. ప్రజాస్వామ్య విలువల గురించి గొప్పగా చెప్పుకునే భారతదేశం ఈ వైరుధ్యాన్ని తప్పించుకోలేదు. మానవహక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉంది. ప్రపంచంలో ఇతర దేశాలను వేలెత్తి చూపించే ముందు యూరప్ తన మనస్సాక్షిని స్వయంగా పరీక్షించుకోవాలి. సిరియా, లెబనాన్, అఫ్ఘానిస్తాన్‌ల నుంచి యుద్ధ సమయంలో పారిపోయిన శరణార్థులు భద్రతకోసం యూరప్ చేరుతున్నారు. కానీ, కొత్త సంకెళ్లలో చిక్కుకుంటున్నారు. ఇటలీలో సిరియనా వలసదారులు తక్కువ జీతాలకు పంటలు పండిస్తారు.

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో యూరియా కోరత కొరకు ధర్నా



**మరిపెడ** :మహ బూబాబాద్ జిల్లా మరిపెడ మండల, మున్సిపాలిటీ కేంద్రం లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో యూరియా కోరత కొరకు ధర్నా నిర్వహించిన సందర్భంగా ప్రసంగిస్తున్న. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మితే మోసపోతం.ఘోషపడుతాం అని కేసీఆర్ అప్పుడే చెప్పిండు.అలవికాని హామీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటు వేసి మోసపోయిన ప్రజలు.ఇప్పుడు ఘోష పడుతున్నారు.ముందుచూపు లేని. వ్యవసాయం గురించి, రైతుల అవసరాల గురించి పట్టింపులేని రాష్ట్రప్రభుత్వ పాలన మూలంగానే యూరియాబస్తాల కోసం రైతన్న ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందినువ్వు తెస్తానన్న మార్పు అంటే ఇదేనా రేవంత్ రెడ్డి. ఇచ్చిన హామీలు నెరవేర్చవు, పచ్చని తెలంగాణాను యూరియా కూడా దొరకని తెలంగాణ చేసావు.అప్పుడెట్లుండే తెలంగాణ.నీ.పాలనలో ఏమైంది తెలంగాణ.ఈ కార్యక్రమంలో డిఎస్ రవిచంద్ర , కుడితి మహేందర్ రెడ్డి గుగులోతు వెంకన్న గుగులోతు రాంబాబు తేజావత్ రవీందర్ , బాల్ని మాణిక్యం ,గాదె అశోక్ రెడ్డి ,నామ సైదులు వల్లూరి చెన్నారెడ్డి , డిఎస్ రాంసింగ్ బంటు ఉపేందర్ దుండి మురళి , తదితరులు పాల్గొన్నారు..

## మిడ్జిల్ హై స్కూల్ లో యస్.జి.యఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు




**మిడ్జిల్** ,:మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తేదీ. 29 ఆగష్టు 2025 న యస్ జి యఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలలో బాల బాలికలు (అండర్ 14, అండర్ 17) లకు శుక్రవారం ఉదయం 10 గంటలకు జరగనున్నాయి. ఈ అవకాశాన్ని క్రీడలపై ఆసక్తి గల విద్యార్థిని ,విద్యార్థులు వినియోగించుకోగలరని ఒక ప్రకటనలో స్కూల్ జి.హెచ్.ఎం సరస్వతి తెలిపారు. ఈ నిర్వహణలో పిడి జి.రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం పాల్గొననున్నారు.

## పర్యావరణాన్ని కాపాడదాం

### పంచభూతాలను ప్రకృతిని నాశనం చేస్తున్న ప్లాస్టిక్ పెన్నులకు చెక్ పెడదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం




**నారాయణపేట జిల్లా :** నర్వ మండలంలో మొట్టమొదటిసారిగా ప్లాస్టిక్ పెన్నులకు బదులుగా పర్యావరణాన్ని కాపాడే పేపర్ పెన్నులను అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్లలో జిహెచ్ఎం హెచ్ఎంలు ప్రిన్సిపల్స్ విద్యార్థులు ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడే రక్షకులుగా పర్యావరణ ప్రేమికులుగా ముందుకు రావాలని నర్వ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ రమేష్ సార్ గారు మరియు జన విజ్ఞాన వేదిక విజ్ఞాన దర్శిని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ జిల్లా కమిటీ సభ్యుడు రామకృష్ణ నర్వ మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ అధ్వర్యంలో ఓపెన్ చేసి అన్ని విద్యాసంస్థలు పర్యావరణం కాపాడడంలో భాగస్వామ్యం కావాలని చెప్పేసి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు కూడా పర్యావరణం కాపాడడంలో ముందుకు వచ్చి కృషి చేస్తామని చెప్పడం జరిగింది..

## ఆదివాసీల భారత రాజ్యాంగ చట్టాలు హక్కుల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాటం చేద్దాం: చందా మహేష్



**నారాయణపేట జిల్లా** :భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆదివాసీ తెగల హక్కులు, భూమి, మరియు సంస్కృతిని రక్షించడానికి ఉద్దేశించబడింది. ఇది గిరిజన ప్రాంతాలను రక్షిత ప్రాంతాలుగా గుర్తించి, వారి అనుమతి లేకుండా ఇతరులకు భూమి బదిలీ చేయకుండా నిరోధిస్తుంది. అయితే, చాలాచోట్ల ఈ చట్టాలు సరిగా అమలు కావడం లేదని, దీనివల్ల ఆదివాసీల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని, సరైన పరిహారం, పునరావాసం కల్పించడం లేదని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్ పేర్కొన్నారు.ఖనిజాల తవ్వకాలు, పెద్ద ప్రాజెక్టుల పేరుతో ఆదివాసీల సంస్కృతి, జీవన విధానాలు దెబ్బతింటున్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలపై పోరాడటానికి, అన్ని ఆదివాసీ సంఘాల సమన్వయంతో ఆగస్టు 28, 2025న ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఈసం నారాయణ మరియు ములుగు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని దీనిని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గ్రామంలో ముందర జరిగే వినాయకచవితి దృష్టిలో ఉంచుకొని 70 మంది యువకులతో హిందూ ఉత్సవ కమిటీ



**నిర్మల్ జిల్లా** // సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో ముందర జరిగే వినాయకచవితి దృష్టిలో ఉంచుకొని 70 మంది యువకులతో హిందూ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీ అధ్యక్షులుగా కరిపే విలాస్, ఉపాధ్యక్షులుగా దాసరి ప్రశాంత్, ప్రధానకార్యదర్శి జంగం నవీన్, ప్రచార కార్యదర్శులుగా తిరుమలచారి, పొలాస మధుకర్,అల్లాడి నర్సయ్య తాంద్ర అవిందర్, సలహా సభ్యులుగా ధని గణేష్, వాసాలా నవీన్,సామల దిలీప్ దర్శనం లక్ష్మణ్,బొడ్డు లక్ష్మణ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.చిన్న పెద్ద అందరు కలిసి గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు.

## రైతులకు ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు విఫలం

**ములుగు :** ములుగు జిల్లా తాడ్వాయి మండల హెడ్ క్వార్టర్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు ఎదుట యూరయా ఎరువుల కొరకు రైతులు పడరాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రైతులకు సకాలంలో ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైపల్యం చెందాయని ప్రజలు విమర్శిం చారు రైతు సహకార బ్యాంకులో యురాయా అం దుబాటులో ఉన్నదని యూరయా కొరత లేదని రాష్ట్రంలోని మంత్రులు అధికార పార్టీ నాయకులు అధికారులు పత్రికలలో ప్రకటనలు ఇస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ లు పెడుతున్నారని కాని సోమవారం రోజున ఉదయం తాడ్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులో ఒక యూరయా బస్తా లేదని రైతులు వ్యవసాయ పనులు వదులుకొని ఉదయం నుండి సహకార బ్యాంకుల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారని కొరమండల్ మరియు ఇతర పర్టిలైజర్ షాపు యాజమానులు ఇతర ఎరువుల బస్తాలు





కొనుగోలు చేస్తేనే యూరయా బస్తాలు ఇస్తామని షరతులు పెడుతున్నారని ఇతర పేష్టిసైడ్ మందులను అంటగడుతున్నా రని రైతులు విమర్శించారు అధికారులు పర్టిలై జర్ షాపు యజమానులు కుమ్మకై రైతుల నోట్ల మట్టి కొట్టు తూన్నారని విమర్శలు చేస్తున్నారు రైతులకు అన్యాయం జరిగేతే సహించేది లేదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టి సాధించి రైతంగానికి యూరయా అందించాలని లేనిపక్షంలో రైతులతోపెద్ద ఎత్తున ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు

## గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హార్ధిక శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ

**నారాయణపేట జిల్లా** / ఉత్సవాలను శాంతియుతంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.గణేష్ మంటప నిర్వాహకులు తప్పనిసరిగా పాటించ వలసిన సూచనలు గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన సమయంలో కరెంట్ వైర్ల నుండి జాగ్రత్తలు పాటించాలని శోభాయాత్రలు, నిమజ్జనం కోసం ముందుగానే పోలీసుల అనుమతి తీసుకోవాలి. ట్రాఫిక్ కు ఆటంకం కలగకుండా మంటపాలను ఏర్పాటు చేసుకోవాలి, స్థలానికి సంబంధించిన వారి పర్మిషన్ తీసుకోవాలి. విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకొని, ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలి. సౌండ్ సిస్టమ్స్ ప్రభుత్వం నిర్ణయించిన పరిమితిలో ఉండాలి. డీజే లకు అనుమతి లేదు,



రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు పూర్తిగా నినిమజ్జనం మార్గం ముందుగా పోలీసులకు తెలియజేసి, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వాహనాల పార్కింగ్ సదుపాయం కల్పించాలి. ఉత్సవాల సమయంలో అన్ని మతాల వారితో సఖ్యతగా, శాంతి భద్రతలతో కార్యక్రమాలు నిర్వహించాలి.పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలి.జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ,"ఉత్సవాలను శాంతియుతంగా, ఆనందంతో జరుపుకొని నారాయణపేట జిల్లాను శాంతి, సామరస్యాలకు ఆదర్శంగా నిలబెట్టుదాం" ప్రతి ఒక్కరు పోలీసు శాఖకు సహకరించాలని అని అన్నారు.

## వలస సహాయ కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### - కోస్గిలో ఎంఆర్ సీ ని ప్రారంభించిన కలెక్టర్.

**నారాయణపేట్ జిల్లా** / నారాయణ పేట జిల్లా కోస్గి పట్టణంలో ఏర్పాటు చేసిన వలస సహాయ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. అంతర్జాతీయ వలస సంస్థ, ఆహార వ్యవసాయ సంస్థ సంయుక్తంగా కలిసి మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ట్రస్టు ఫండ్ అలాగే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో కోస్గి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని నమూనా ఇందిరమ్మ గృహంలో( మోడల్ ఇందిరమ్మ ఇల్లు) ఏర్పాటు చేసిన వలస సహాయ కేంద్రాన్ని,కేంద్రానికి సంబంధించిన మొబైల్ వ్యాన్ ను మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిజామాబాద్, నారాయణ పేట జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ వలస సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వాతావరణ మార్పుల వల్ల కలిగే వైపరిత్యాలను తట్టుకునేందుకు, గ్రామాలలోని వలస కుటుంబాలకు, ఆయా కుటుంబాల మహిళ లు, యువత కు వ్యవసాయ, వ్యవసాయేతర జీవనోపాధులను మెరుగు పర్చుకునేందుకు అవసరమైన శిక్షణలు, నైపుణ్యాలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే సురక్షితమైన క్రమబద్ధమైన







వలసల గురించి వారి మానసిక శ్రేయస్సు గురించి అవగాహన, మార్గదర్శకం, సలహాలు సంప్రదింపుల సేవలను వలస సహాయ కేంద్రం ద్వారా పొందవచ్చని కలెక్టర్ వివరించారు. వలస సహాయ కేంద్రానికి అనుబంధంగా వలస సహాయ కేంద్రం( మారుమూల గ్రామాలకు సమాచారం, అవగాహన కోసం) మొబైల్ వ్యాన్ ఉపయోగపడుతుందన్నారు. వలస సహాయ కేంద్రం,మొబైల్ వ్యాన్ సేవలతో పాటు కేంద్రానికి అనుబంధంగా ప్రవాసీ కౌన్సిలింగ్ సెంటర్ కు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1800-599-1393 పని చేస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలోని కోస్గి మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో అవగాహన,శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు. రెండేళ్ల పాటు ఈ వలస సహాయ కేంద్రం సేవలు అందుతాయని చెప్పారు. గత ఫిబ్రవరి లో జిల్లాలో వలసల గురించి తెలుసుకునేందుకు జపాన్ కు చెందిన ఓ సంస్థ సభ్యులు నారాయణపేట కు వచ్చారని ఆమె గుర్తు చేశారు. జిల్లాలో వలసల నివారణకు ఇలాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు మరెన్నో రావాలని తద్వారా వలసలు లేని జిల్లాగా నారాయణపేట మారాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, డీఆర్ డీ ఏ మొగులప్ప, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ.. ఇలాంటి ప్రాజెక్టులు జిల్లాకు ఎన్నో రావాలని, వాటి ద్వారా జిల్లాలో వలసలు పూర్తిగా నివారించబడాలని అన్నారు. వలస సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నంబర్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్వాహకులను కోరారు. కేంద్రానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఓ ఎం రాష్ట్ర సమన్వయకర్త జలజ, సహాయ సమన్వయకర్త మార్ష్ ఆశీర్, సంస్థ ఫీల్డ్ ఫెసిలిటెటవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విజేత హై స్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించే మంచి ఉద్దేశంతో తాము స్వయంగా చేతులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు.







**నిర్మల్ జిల్లా** // తానూర్ మండలంలోని బేల్ తారోడ గ్రామంలోనివిజేత హై స్కూల్ విద్యార్థుల చేతులమీదుగా రూపొందిన వెయ్యి మట్టి వినాయకుల పంపిణీ చేయడం జరిగింది. విజేత హై స్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించే మంచి ఉద్దేశంతో తాము స్వయంగా చేతులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు.దాదాపు వెయ్యి మట్టి వినాయ కులను విద్యార్థినీ-విద్యార్థులు శ్రమతో, భక్తితో రూపొందించారు. అనంతరం ఈ వినాయక విగ్రహాలను తనూర్ మండలంలోని అధికారులకు, స్థానిక ప్రజానీకానికి అందజేశారు.ఈ సందర్భం లో విద్యార్థులు ప్రతి ఒక్కరికి ్ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులు మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావం ్ణాన్ని కాపాడుకోవాలి అనే సందేశాన్ని అందించారు.ప్రకృతిని సంరక్షిస్తూ భగవంతుని అనుగ్రహాన్ని పొందాలని, పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన కల్పించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది.ఈ కార్యక్రమంలో





విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాథోడ్ గణేష్, పాఠశాల కార్యదర్శి శ్రీ రమేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ రోగులకు అవగాహన సదస్సు

### అపెక్స్ సెంటర్ ఇంచార్జ్ రాజశేఖర్

**షాద్ నగర్ ఆగస్ట్ 26**:షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నందు అపెక్స్ డయాలసిస్ సెంటర్లో డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న రోగులకు అపెక్స్ సెంటర్ నిర్వహిస్తున్న ఇన్చార్జి రాజశేఖర్ డయాలసిస్ చికిత్స గురించి మాట్లాడుతూ , మానవుని శరీరంలోని కిడ్నీ విఫలమైనప్పుడు మరియు కిడ్నీ మీ శరీర అవసరాలకు చూసుకో లేనప్పుడు డయాలసిస్ అవసరం అవుతుంది. డయాలసిస్ చేసినప్పుడు మీ శరీరం నుండి వ్యర్థాలు ఉప్పు మరియు అదనపు ద్రవ్యాన్ని మీ శరీరంలో పేరుకు పోకుండా బయటకి పంపిస్తుందని రాజశేఖర్ తెలియజేశారు. డయాలసిస్ చేయడం వలన అధిక సోడియం, పొటాషియం మొదలైన కొన్ని ఎలక్ట్రోలైట్లను సరైన స్థాయిలో నిర్వహించబడుతుంది అని రాజశేఖర్ తెలిపారు. షాద్ నగర్ డయాలసిస్ సెంటర్లో ప్రతిరోజు 18 నుండి 20 మందికి డయాలసిస్ నిర్వహిస్తున్నామని, మొత్తం పేషెంట్లు 43 మంది ఉన్నారని, నెలలో 480 మందికి డయాలసిస్ నిర్వహిస్తున్నామని రాజశేఖర్ తెలియజేశారు. అందువలన షాద్నగర్ లోని పేషెంట్లు మన ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ సెంటర్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ లు నాగమణి , పద్మ మరియు నరేష్ టెక్నీషియన్ పాల్గొన్నారు.



# ప్రకృతిని ఆరాధిద్దాం మట్టి గణపతులనే పూజిద్దాం....

**మట్టి వినాయక విగ్రహాల పంపిణీ....**






**నిర్మల్ జిల్లా //** కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాల నందు మట్టితో చేసిన వినాయకులను ప్రతి ఒక్కరు పూజించాలని దానితో పాటు పర్యావరణాన్ని నీళ్లు కలుషితం కాకుండా పర్యావర ణాన్ని రక్షించ వచ్చని, కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాల నందు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, విద్యార్థులతో ఉపాధ్యాయులు మట్టి విగ్రహాలను తయారు చేయించి, కాలుష్య నివారణ కోసం తమవంతుగా గత కొద్ది సంవత్సరాలుగా వినాయక మట్టి విగ్రహాలు పల్సి గ్రామంలో వీధి వీధికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పురం శెట్టి లింగయ్య, కరస్పాండెంట్ గంగాసింగ్, పోతన్న, రామకృష్ణ,కొట్టే రాజు, ప్రవీణ్,భోజన్న, సాయినాథ్, దేవకి, సరోజన, గంగామణి, సరస్వతి,కవిత, శృతిక, నేహా, పద్మ, శ్రీవిద్య, నందిని, రాణి, అంజలి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనిక్ ఇంగ్లీష్ మీడియా స్కూల్ లో డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

**టోర్నమెంట్ బ్రోచర్లు ను ఆవిష్కరించిన యూనిక్ స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్**



**షాద్నగర్ :** సెప్టెంబర్ 14 వ తేదీన మాస్టర్ బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించ నున్న డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్ వారి చేతుల మీదుగా టోర్నమెంట్ బ్రోచర్ని ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ యొక్క టోర్నమెంట్ మన స్కూల్ తరపున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని స్కూల్ యొక్క పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. బాలరాజ్ మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఈ కుంగ్ ఫు కరాటే పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరచాలని, పోటీలకు సిద్ధం కావాలని, ఆత్మస్థైర్యం, శారీరక పట్టుత్వం, మానసిక ప్రశాంతతకు ఈ విద్యలు నేర్చుకోవడం విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ ),కుంగ్ ఫు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారి కి ఘనంగా సన్మానం



**ఉట్కూర్ మండలం :** నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ మండల ప్రత్యేకాది ,కారి ,శ్రీ కె.ఉమాపతి డిఎస్ సి డి ఓ గా పదోన్నతి పై నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్తున్నందున్న , ఈ 11 నెలల కాలం ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించి ఉట్కూర్ మండలంలో వివిధ ప్రభుత్వ పథకాలను అమలు అమలు పరచడంలో వారి వంతు పాత్ర అభినందనీయమని,ఇట్టి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు వారి సేవలను కొనియాడారు , ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ధనుంజయ గౌడ్,,ఎంపీఓ రాజు,ఏపీఓ లక్ష్మ రెడ్డీ , పంచాయతీ కార్యదర్శులు ,జగదీష్,శ్రీనివాసరావు, అశోక్,ఉపాధి హామీ సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం లో బస్టాండ్ నిర్మించాలి

**యూత్ జేఏసీ ములుగు జిల్లా కో కన్వీనర్ సోలం రాంబాబు డిమాండ్**



**మేడారం:** ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన మేడారం లో బస్టాండ్ నిర్మించాలని యూత్ జేఏసీ ములుగు జిల్లా కో కన్వీనర్ సోలం రాంబాబు డిమాండ్ చేశారు వచ్చే సంవత్సరం జనవరి లో జరిగే జాతర అభివృద్ధి కి నిధులు కేటాయించిన ప్రభుత్వం మేడారం లో మరియు ఊరట్టం స్థూపం దగ్గర కొత్తూరు ఊరట్టంకాలనీ వెంగ్లాపూర్ లలో బస్టాండ్ నిర్మించాలని మర్చిపోయారు అని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు ఇస్తూ రైల్వే సౌకర్యం మంజూరు చేసిన స్థానిక రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బస్టాండ్ గురించి పట్టించుకోవడం లేదని ఎందుకు అంటే ఈ ప్రభుత్వం కు మేడారం అంటే వివక్ష ఉంది కాబట్టి అని అందుకే మేడారం ప్రాంతం వాళ్ళు అందరు మేడారం ప్రత్యేక మండలం ఏర్పాటు కోరుకుంటున్నారు అని స్థలం ఉండి నిధులు ఉన్న ఎందుకు బస్టాండ్ లు నిర్మించడం లేదో అర్థం కావడం లేదని విమానాశ్రయం అయినా వస్తుంది కావచ్చు కానీ బస్టాండ్ కాదు అన్నట్లు పరిస్థితి ఉంది అని ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి బస్టాండ్ లు నిర్మించాలని లేకుంటే ప్రజలు కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తారు అని హెచ్చరించారు

# 21 వార్డులో బీజేపీ యువ నాయకులు క్యామ మహేష్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమం

**భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజిద్దాం.విఘ్నాలు తొలగాలని ప్రార్థిద్దాం**



**షాద్ నగర్ ఆగస్ట్ 26:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 21వ వార్డులో బీజేపీ యువ నాయకులు క్యామ మహేష్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకులు క్యామ మహేష్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో వినాయక పూజకు విశిష్టమైన ప్రాధాన్యం ఉందని, ప్రతి శుభకార్యానికి ముందు వినాయక పూజ చేసే ఆచారం మన సాంప్రదాయ మహిమాన్వితం అని అన్నారు. ప్రతి ఇంటిలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల సమాజంలో ఆధ్యాత్మికత పెంపొందుతుందని, విఘ్నాలు తొలగిపోతాయని విశ్వాసం ఉన్నందునే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**మహిళలు విభిన్న రంగాల్లో స్వయం ఉపాధి పొందేలా శిక్షణలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.**




**నిర్మల్:** పట్టణంలోని మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం చించోలి సమీపంలోని మహిళా ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ప్రాంగణంలో సర్పంచ్‌లు, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు, మహిళా సంఘాలు, కిశోర బాలికలు తదితరులకు అనేక శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని, అలాగే పీఎం విశ్వకర్మ పథకం కింద బ్యూటీషియన్, కంప్యూటర్, కుట్లు రంగాల్లో శిక్షణలు పూర్తయ్యాయని మహిళా ప్రాంగణ జిల్లా మేనేజర్ విజయలక్ష్మి వివరించారు.అనంతరం కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, జిల్లాలో స్వయం ఉపాధి కల్పించేలా మహిళలకు కుట్టుమిషన్, అల్లికలు, టైలరింగ్, బ్యూటీ పార్లర్, పేపర్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. మండలాల వారీగా ఆసక్తి గల మహిళలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి, అధిక సంఖ్యలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు విజయలక్ష్మి, మోహన్ సింగ్, నరసింహారెడ్డి, శంకర్, సిడిపిఓ సరిత, మహిళా ప్రాంగణ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్యం చేసే విదంగా జర్నలిస్టులు ముందుకు రావాలి



**నారాయణపేట్ జిల్లా /** :సమాజంలో జరుగుతున్న అవినీతిని, అక్రమాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేసేందుకు జర్నలిస్టులు ముందుకు రావాలని టీయూ డబ్ల్యు జే జిల్లా అధ్యక్షుడు నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కోస్గి మండల కేంద్రంలోని అంబేద్కర్ పార మెడికల్ కళాశాలలో జరిగిన టీయూ డబ్ల్యు జే మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జర్నలిజం లో నూతన మార్పులు తేవడానికి టి యు డబ్ల్యు జె నిరంతరం కృషి చేస్తూనే ఉందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంఘం హర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టు సైతం తమ బాధ్యతలను విస్మరించకుండా నియమ నిబంధనలతో పనిచేయాల్సిందని సూచించారు. జర్నలిస్టు ముసుగులో సైతం అక్రమాలకు పాలు పెడితే యూనియన్ సభ్యత్వాన్ని రద్దు చేయడానికి కూడా వెనుకాడే ప్రసక్తి లేదని హెచ్చరిస్తూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా వెనకాడమని అన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యతోపాటు కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించే విధంగా ఈరోజు టి యు డబ్ల్యు జే కృషి చేసిందన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వాటిని ఆధారంగా వార్తలు రాయొద్దని పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతనే వార్తగా పెట్టాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులను అరికట్టేందుకు నిజాయితీగా పనిచేసే జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈనెల 30 న నారాయణపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాన్ని టీయూ డబ్ల్యు జే సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మీడియా ప్రతినిధులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం వైద్య శిబిరం గోడ పత్రికను విడుదల చేసారు. ఈకార్యక్రమంలో టీయూ డబ్ల్యు జే జిల్లా ఎడ్యుకేషన్ ఇంచార్జి రాజేష్, హెల్త్ కమిటీ ఇంచార్జి సంజీవ్,రఘు ఘణప,సురేష్, మండల అధ్యక్షుడు శంకర్, టీయూ డబ్ల్యు జే నాయకులు అజిజ్,మసుల వెంకట్,చంద్రశేఖర్, శ్రీనివాస్, మోహన్,సల్మాన్ రాజ్,అతిక్,మల్లేష్,ప్రవీణ్,దత్తు,చైతన్య,రమేష్ గౌడ్,తహసీన్,రషీద్,రాజు,తదితరులు ఉన్నారు.

# మండల ప్రజలకు గణేష్ నవరాత్రి ఉత్సవాల హార్ధిక శుభాకాంక్షలు

**ఉత్సవాలను శాంతియుతంగా, ఆనందంతో జరుపుదాం...**
**-శాంతి, సామరస్యాలకు ఆదర్శంగా నిలబెట్టుదాం...**
**-మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు**

**మిడ్జిల్, 26 ఆగష్టు 2025:**మిడ్జిల్ మండల కేంద్ర పరిదిలో వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా పాటించ వలసి నసూచనలు తిసుకోవలన్నారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టా పన సమయంలో కరెంట్ వైర్ల నుండి జాగ్రత్తలు పాటించాలని శోభాయాత్రలు, నిమజ్జనం కోసం ముందుగానే పోలీసుల అనుమతి తీసుకోవాలి. ట్రాఫిక్ కు ఆటంకం కలగకుండా మంటపాలను ఏర్పాటు చేసుకోవాలి, స్థలానికి సంబంధించిన వారి పర్మిషన్ తీసుకోవాలి. విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకొని, ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలి. సౌండ్ సిస్టమ్స్ ప్రభుత్వం నిర్ణయించిన పరిమితిలో ఉండాలి. డీజే లకు అనుమతి లేదు, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు పూర్తిగా నినిమజ్జనం మార్గం ముందుగా పోలీసులకు తెలియజేసి, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వాహనాల పార్కింగ్ సదుపాయం కల్పించాలి.ఉత్సవాల సమయంలో అన్ని మతాల వారితో సఖ్యతగా, శాంతి భద్రతలతో కార్యక్రమాలు నిర్వహించాలి.పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలి.జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ,"ఉత్సవాలను శాంతియుతంగా, ఆనందంతో జరుపుకొని మిడ్జిల్ మండలంను శాంతి, మత, సామరస్యాలకు ఆదర్శంగా నిలబెట్టుదాం" ప్రతి ఒక్కరు పోలీసు శాఖకు సహకరించాలని అని అన్నారు.




# బిపియం లకు మొబైల్ ఫోన్లు అందజేత



**నారాయణపేట్ జిల్లా /** :గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ నారాయణ పేట మరియు జిల్లా పోస్ట్ ఆఫీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బిపియం(బ్రాంచ్ పోస్ట్మాస్టర్ల)కు శాంసంగ్ మొబైల్ ఫోన్లు మరియు మంత్ర డివైజ్ లు పంపిణీ చేయడం జరిగినది. జిల్లాకు సెర్ప్ కార్యాలయం హైదరాబాదు నుండి 137 సాంసంగ్ మొబైల్స్ మరియు 137 మంత్రా డివైజ్ లు రావడం జరిగింది వాటిని1. స్వప్న బీపీ ఎం జలాల్పూర్ , 2.గౌతమి బీపీ ఎం జాజాపూర్, 3 నరసన్న బీపీఎం తిప్రస్పల్లి, 4 శ్రీనివాస్ బీపీఎం లోకుర్తి , 5 తేజ బీపీ ఎం కంసాన్పల్లి తదితరులకు గౌరవ జిల్లా కలెక్టర్ మేడం మొబైల్ ఫోన్లు ,మంత్ర డివైజ్ లు అందించడం జరిగింది జులై మాసానికి సంబంధించిన పెన్షన్లు 68,973 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ. 17,72,77,856 రూపాయలు జులై మాసానికి సంబంధించిన వాటిని రెండు మూడు రోజుల తరువాత నుండి ముఖ గుర్తింపు యాప్ ద్వారా పంపిణీ చేయడం ప్రారంభమవుతున్నది ఈ కార్య్ర కమంలో గౌరవ జిల్లా కలెక్టర్ మేడం శ్రీమతి సిక్తా పట్నాయక్ ఐఏఎస్ మరియు శ్రీ మొగులప్ప డిఆర్డిఓ నారాయణపేట ,జయన్న డిపిఎం జుబేర్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సి ఓ రాజేందర్ , ఉమాకాంత్ మెయిల్ వెర్షన్ మరియు వివిధ గ్రామాలకు సంబంధించి చెందిన బిపియం లు పాల్గొనడం జరిగింది

# వినాయక విగ్రహం అందజేసి యువతలో ఐక్యత స్ఫూర్తి నింపిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెట్ట నాగేష్





**షాద్ నగర్ ఆగస్ట్ 26:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలం మోత్కుల గూడ గ్రామంలో శివాజీ యూత్ సభ్యులకు బిఆర్ఎస్ యువ నేత జెట్ట నాగేష్ వినాయకుడి విగ్రహాన్ని అందజేయడం విశేషంగా మారింది. గ్రామ యువత ఆత్మీయతతో, ఐక్యతతో ముందుకు సాగేందుకు ఇది ఒక శుభసంకేతంగా నిలిచింది.ఈ సందర్భంగా జెట్ట నాగేష్ మాట్లాడుతూ...యువతే ఈరోజు సమాజానికి బలం. వారి ఆలోచనలు, వారి కృషి రేపటి సమాజానికి దారి చూపు తాయి. వినాయకుడు విద్య, విజయం, శుభారంభాలకు ప్రతీక. ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ యువతపై ఉండాలని ఆకాంక్షిస్తు న్నానని అన్నారు.శివాజీ యూత్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ...గ్రామ యువతను ప్రోత్సహిస్తూ, ఆధ్యాత్మికతతో కూడిన వినాయకుడి విగ్రహం అందజేయడం మాకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది. జెట్ట నాగేష్ లాంటి నాయకులు ఎల్లప్పుడూ మాకు దారి చూపుతారని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. శివాజీ యూత్ యువకులు వినాయక చవితి వేడుకలకు సిద్ధమవుతుండగా, గ్రామ ప్రజల్లో స్ఫూర్తి, ఐక్యత వాతావరణం నెలకొంది.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం మట్టి గణపతులను ప్రతిష్టిద్దాం

**ఆర్ జి ఐ ఏ పి ఎస్ సి ఐ బాలరాజు**



**రాజేంద్రనగర్, ఆగస్ట్ 26.** పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే మట్టి గణపయ్యాలని ప్రతిష్ఠించుకోవాలని ఆర్ జి ఐ ఏ పి ఎస్ సి ఐ బాలరాజు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో మంగళవారం గణేష్ నవరాత్రుల ను పురస్కరించుకొని శంషాబాద్ బస్టాండ్ శ్రీ వినాయక టెంపుల్ వద్ద బి ఆర్ ఎస్ నాయకులు మహర్షి ఫౌండేషన్ చైర్మన్ కొనమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శంషాబాద్ పట్టణ సీఐ బాలరాజు విచ్చేసి భక్తులకు మట్టి గణపయ్య ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ బాలరాజు మాట్లాడుతూ మట్టి గణపయ్యలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తులందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందు, పెదిరిపాటి మురళి గౌడ్, పరంధాములు, జయసింహ, నరేందర్, హరికృష్ణ, రమేష్ రాథోడ్, నరసింహ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

**మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్- అధికారులకు పలు ఆదేశాలు చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి జానకి షర్మిల ఐపీఎస్**
**ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**ఇళ్లలో దొంగతనాల నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టి మహిళలు, పిల్లలపై నేరాలు తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి**
**ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటి పై దృష్టి సారించండి..**
**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**






**నిర్మల్ :** జిల్లాలో పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు."జిల్లాలో నేరాలను అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా కఠిన చర్యలు చేపట్టాలని,ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై వాహన రద్దీ తగ్గేలా ముందస్తు చర్యలు తీసుకోవాలి" అని తెలియ జేశారు.ముఖ్యంగా ఇళ్లలో జరిగే దొంగతనాలు ప్రజలకు ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నాయని, వాటిని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించా రు. "మహిళలు, పిల్లలపై నేరాలు తగ్గించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ, కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. మరియు జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో ఉండాలని సూచించారు.లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ఈ కేసుల ఛేదనకు సర్కిల్ పరిధిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేయాలన్నారు అంతేకాకుండా జిల్లాలో నేరాల సంఖ్యను తగ్గించేందుకు,నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న రౌడీ షీటర్లను ముందస్తుగా గమనించి వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక నిఘా అవసరమని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, సైబర్ మోసాలు,డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని యస్.హెచ్.ఓ లకు సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్లైన్ లో వీడియో కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదని, ఏ పోలీస్ అధికారి వీడియో కాల్స్ చేయరని గుర్తించాలని అన్నారు. డిజిటల్ అరెస్ట్ లు ఉండవు, ఫిజికల్ అరెస్ట్ మాత్రమే ఉంటుందన్నారు. సైబర్ స్లేవరీ పేరుతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇతర దేశాలకు పంపి ఇబ్బందులకు గురిచేస్తారని అన్నారు. జిల్లా ప్రజలు ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట (Golden Hour) లోపు 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cybercrime.gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు.

దొంగతనం,ఆస్తి సంభందిత నేరాలకు సంబంధించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలని కొత్తగా వచ్చిన అంబిస్ టెక్నాలజీని వినియోగించి, ఛాన్స్ ప్రింట్ ద్వారా కేసులను ఛేదించాలని అన్నారు. యన్.డి.పి.యస్. కేసులలో నేరస్తులపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు.ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేస్తూ, మద్యం తాగి వాహనాలను నడిపే వాహన దారీలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. రేపటి నుండి వినాయక నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పండగ మొదలు నుండి నిమజ్జన శోభాయాత్ర వరకు ఎలాంటి భద్రతా లోపం లేకుండా అన్ని ఏర్పాట్లు చేసి, తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశం లో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏ.ఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్,రాజేష్ మీన ఐపిఎస్,ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి ఖానాపూర్, నైలు భైంసా రూరల్, గోపీనాథ్ భైంసా టౌన్ , గోవర్ధన్ రెడ్డి సోన్ ,ప్రవీణ్ కుమార్ నిర్మల్ టౌన్,కృష్ణ నిర్మల్ రూరల్, మల్లేష్ ముధోల్ , సి సి ఎస్ ఇన్స్పెక్టర్ మల్లేష్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్, సమ్మయ్య, సాయి కుమార్ గౌడ్,అన్ని స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతలకు ఆటంకం కలిగిస్తే శాశ్వత సమాధి కడతారు



**నారాయణపేట్ జిల్లా /** నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు అందించే మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు ఆపాలని జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు జారీ వెనుక కొంత మంది నాయకుల కుట్రలు ఉన్నాయని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా, బీ కే ఎస్ జోనల్ ఇంచార్జ్ వెంకోభ, నారాయణ పేట జిల్లా జాగృతి అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ అన్నారు.అమాయక రైతులను ముందు పెట్టి పర్యావరణ అనుమతులు లేవు కావున పనులు ఆపాలని కొన్ని దుష్ట శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎత్తిపోతల వలన పర్యావరణానికి ఎలాంటి నష్టం లేదు అని తెలిపారు. జిల్లాలోని అఖిల పక్ష నాయకులు మరియు రైతులు వెంటనే ఈ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని అంటున్నారని తెలిపారు. జిల్లా రైతులకు క్షమాపణ చెప్పి ఈ ఎత్తిపోతల పథకం పూర్తి అవుటకు సహరిస్తేనే రాజకీయ భవిష్యత్ ఉంటుందని తెలిపారు.తెరవెనుక కుట్రలు చేసి పేట - కొడంగల్ ఎత్తిపోతల కు ఆటంకం కలిగిస్తే జిల్లా రైతులు శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారని తెలిపారు.ప్రభుత్వం కూడా అన్ని రకాల అనుమతులు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన ఈ ఎత్తిపోతల పనులు పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగా రెడ్డి, గోపాల్ యాదవ్,సూర్యకాంత్, మైపాల్, బాలప్ప, లక్ష్మీకాంత్, మల్లికార్జున్, వెంకటప్ప,లక్ష్మీనారాయణ, అంజయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్ర సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

**సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్**







**రాజేంద్రనగర్, ఆగస్ట్ 26.** అంగన్వాడి కేంద్ర సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ సిఐటియు ఆఫీసులో మంగళవారం సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ షేర్ లింగంపల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రమోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్ స్ ఆయాల సమస్యలపై ఎన్నికల ముందు వారి సమస్యలపై సమ్మె బాట పట్టి సమస్యలను పరిష్కరించాలని ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంలో ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ కు ఆయాలకు వేతనం పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెన్ఫిట్ అంగన్వాడి నూతన భవనాలు అనేక సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం ఇవ్వడం జరిగిందన్నారు. వాటిని అమలు చేయడం లో ప్రభుత్వం ఇప్పటికి రెండు సంవత్సరాల కాలం గడుస్తుందని ఇకనైనా వెంటనే అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమస్యలు పరిష్కరించకపోతే హక్కుల కోసం ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా షేర్ లింగంపల్లి ప్రాజెక్ట్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షురాలుగా నాగమణి, కార్యదర్శిగా సుధా, కోశాధికారిగా అనిత, ఉపాధ్యక్షురాలు శ్రీలత,సమీమ్, సహాయ కార్యదర్శి గా మాధవి, సువర్ణ కమిటీ సభ్యులు 15 మంది కమిటీ 22 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిఐటి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజుల రుద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోజూ ఒక కప్పు ఫ్రూట్ సలాడ్‌ను ఉదయమే తినండి.. చెప్పలేనన్ని ప్రయోజనాలు కలుగుతాయి..!

ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలగాలంటే పండ్లను తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తుంటారు. అందులో భాగంగానే చాలా మంది తమకు ఇష్టమైన లేదా అందుబాటులో ఉన్న పండ్లను తింటుంటారు. అయితే ఒకే రకానికి చెందిన పండ్లను ఎక్కువ మోతాదులో తినడం కన్నా అన్ని రకాల పండ్లను కొద్ది మోతాదులో తినడం ఎంతో మేలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అన్ని రకాల పండ్లను కొద్ది మోతాదులో రోజూ తింటుంటే ఒకేసారి అధిక మొత్తంలో వివిధ రకాల పోషకాలను పొందవచ్చు. దీంతో ఇంకా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అన్ని రకాల పండ్లను ఒకేసారి తినడం అంటే దాన్నే ఫ్రూట్ సలాడ్ అని కూడా అంటారు. అయితే ఫ్రూట్ సలాడ్ అంటే కేవలం పండ్లను మాత్రమే చిన్న ముక్కలుగా చేసి అన్నింటినీ కలిపి తినాలి. అందులో ఎలాంటి బేకరీ పదార్థాలను కలపకూడదు. ఇక ఫ్రూట్ సలాడ్‌ను రోజూ ఒక కప్పు తింటే చాలు, ఎన్నో లాభాలు కలుగుతాయి.అనేక పోషకాలు..ఫ్రూట్ సలాడ్‌లో భిన్న రకాల పండ్లు ఉంటాయి కనక మనకు దాదాపుగా అన్ని రకాల పోషకాలు లభిస్తాయి. అన్ని రకాల విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ఫ్రూట్ సలాడ్‌లో సిట్రస్ ఫలాలు, స్ట్రాబెర్రీలు, కివీలు, నారింజ, బొప్పాయి వంటి పండ్లను కలుపుతారు. కనుక మనకు విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తాయి. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. చిన్నారులు, మహిళలు పండ్లను ఫ్రూట్ సలాడ్‌గా చేసి తింటుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు. ఫ్రూట్ సలాడ్‌లో మామిడి పండ్లు, తర్బూజా వంటి పండ్లను కూడా కలుపుతారు. వీటిల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఫ్రూట్ సలాడ్‌ను తింటే ఆ బీటాకెరోటిన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.గుండె ఆరోగ్యానికి..ఫ్రూట్ సలాడ్‌లో అరటి పండ్లు, నారింజ, తర్బూజా ఉంటాయి కనుక ఫ్రూట్ సలాడ్‌ను తింటే అధిక మొత్తంలో పొటాషియం లభిస్తుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఫ్రూట్ సలాడ్‌లో ఉండే వివిధ రకాల పండ్ల కారణంగా అధిక మొత్తంలో మనకు యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు



తగ్గుతాయి. గుండె పోటు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. జీర్ణ వ్యవస్థకు..ఫ్రూట్ సలాడ్‌లో ఉండే పండ్లలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. అన్ని రకాల పండ్లు ఉంటాయి కనుక వాటిల్లో ఉండే ఫైబర్ మొత్తం కలిపి ఎక్కువ శాతం ఫైబర్ మనకు లభిస్తుంది. ఫైబర్ వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఫైబర్ ఉన్న కారణంగా ఫ్రూట్ సలాడ్‌ను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఫ్రూట్ సలాడ్‌ను ఉదయం తింటే రోజంతా శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. ఇలా ఫ్రూట్ సలాడ్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# మట్టి గణపయ్యలనే పూజిద్దాం

**నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుధోల్ల శ్రీరాములు**






**రాజేంద్రనగర్, ఆగస్ట్ 26.** మట్టి గణపయ్యలను పూజిం చాలని సత్ఫలితంగా పర్యా వరణాన్ని కాపాడిన వారమవు తామని నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్ధోళ్ల శ్రీరాములు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం మణికొండ మున్సిపాలిటీ ఆర్కే సర్కిల్ వద్ద భక్తులకు మట్టి గణపయ్య విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధోళ్ల శ్రీరాములు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవా లంటే మట్టి గణపయ్యలని పూజించాలి అన్నారు. ప్రతి ఏటా మట్టి గణపయ్యలను భక్తులకు అందించడం జరుగుతుందని ఈ ఏడు కూడా అదే విధంగా భక్తులకు గణపయ్య మట్టి ప్రతిమలను అందజేయడం జరిగిందన్నారు. గణపయ్య నవరాత్రులు చావాలని పురస్కరించుకొని ప్రజలందరూ సంతోషంగా దళితులతో పూజా కార్యక్రమాలను నిర్వహించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, పంపాల రాజు, విజయలక్ష్మి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వర్ష నష్టం అంచనాలు సిద్ధం చేయండి జిల్లా కలెక్టర్ ఆదేశం






**నిర్మల్:-**జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు, రహదారులు, భవనాలకు అధిక నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాఖల వారీగా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖలకు సంబంధించిన వరద నష్టం, సర్వే తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపై ప్రతి శాఖ క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 29 లోపు సర్వే పూర్తి చేసి నివేదికను అందజేయాలని, అలాగే సంబంధిత శాఖల హెచ్‌వోడీలకు కూడా నివేదికలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి రాజ నర్సయ్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ, నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్లూకోజ్ పడిపోకుండా మెదడు ఓవర్‌టైమ్!



మన శరీరం లోని ప్రతి భాగమూ దాని కంటూ ప్రత్యేకమైన పనిని చేస్తున్నప్పటికీ మెదడు పనితీరు చాలా భిన్నమైనది. దీని గురించి తెలుసు కోవడానికి శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు వినూత్నమైన ప్రయోగాలు చేస్తూనే ఉంటారు. ఇదే తరహాలో ఇటీవల అమెరికా మిషిగాన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఓ పరిశోధనను మాలిక్యులర్ మెటబాలిజం అనే మెడికల్ జర్నల్ ప్రచురించింది.మన శరీరంలోని ప్రతి భాగమూ దానికంటూ ప్రత్యేకమైన పనిని చేస్తున్నప్పటికీ మెదడు పనితీరు చాలా భిన్నమైనది. దీని గురించి తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు వినూత్నమైన ప్రయోగాలు చేస్తూనే ఉంటారు. ఇదే తరహాలో ఇటీవల అమెరికా మిషిగాన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఓ పరిశోధనను మాలిక్యులర్ మెటబాలిజం అనే మెడికల్ జర్నల్ ప్రచురించింది. దీని ప్రకారం మన శరీరంలో గ్లూకోజ్ స్థాయులు రాత్రి పూట ఉన్నట్టుండి పడిపోకుండా ఉండేందుకు మెదడులోని హైపోథలామస్‌లో ఉండే కొన్ని న్యూరాన్లు రాత్రిపూట మనం నిద్రపోయేటప్పుడు కూడా పనిచేస్తుంటాయట. శరీరంలోని కొవ్వుని కరిగించడం ద్వారా గ్లూకోజ్ స్థాయుల్ని సమతులీకరించడానికి ఇవి ప్రయత్నిస్తుంటాయి. సాధారణంగా హైపోథలామస్ అనేది ఆకలి, నిద్ర, దాహం, శరీర ఉష్ణోగ్రతలాంటి ఎన్నో క్రియల్ని నియంత్రి స్తూ ఉంటుంది. అదే విధంగా శరీరం హైపోగ్లిసెమిక్ (ప్రమాదకర స్థాయిలో అమాంతం షుగర్ లెవెల్స్ పడిపోవడం) బారిన పడకుండా ఈ ప్రాంతంలోని న్యూరాన్లే పనిచేస్తుంటాయి.మనం నిద్రపోయాక మొదటి నాలుగు గంటల్లో అవి ఈ పనిని నిర్వర్తిస్తాయని ఈ పరిశోధన తేల్చింది. ఇందుకోసం హైపోథలామస్‌లో ఉండే వీఎంహెచ్ అని పిలిచే న్యూరాన్ల మీద సైంటిస్టులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉపవాసం ఉన్నప్పుడు, ఒత్తిడిలో ఉన్నప్పుడు తదితర సందర్భాలతో పాటు రోజువారీ కూడా శరీరంలో గ్లూకోజ్ స్థాయులు నియంత్రణలో ఉండేలా ఇవి పనిచేస్తాయి. కాబట్టి మనం రాత్రిపూట ఉన్నట్టుండి షుగర్ డౌన్ అయి ప్రమాదంలో పడకుండా కూడా ఇవే కాపాడతాయి. వీటితో పాటుగా మరికొన్ని ప్రత్యేక న్యూరాన్లు కూడా అనుసంధానం అయి సాధారణ సమయాల్లోనూ గ్లూకోజ్ స్థాయుల్ని నియంత్రిస్తుంటాయని అధ్యయనం వెల్లడిస్తున్నది. దీన్ని బట్టి షుగర్ స్థాయులు పెరగడం అన్నది స్విచ్ వేసినట్టు, ఆపినట్టుగా పనిచేసే క్రియగా ఇన్నాళ్లూ అనుకున్నది తప్పు అని అర్థం చేసుకోవచ్చు. ఇక, ప్రీ డయాబెటిస్‌లలో కూడా అంటే షుగర్ వ్యాధి వచ్చే సూచనలున్న వారిలో కూడా రాత్రిపూట ఈ వీఎంహెచ్ న్యూరాన్లు పనిచేస్తాయి. అయితే వాళ్లలో ఇవి ఎక్కువగా ప్రతిస్పందిస్తుడటం వల్ల షుగర్ స్థాయులు అధికం అవడంలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయట.

# డ్రీమ్‌కు టాటా స్పాన్సర్‌షిప్‌ను రద్దు చేసుకున్న బీసీసీఐ

– ఆసియా కప్‌నకు ముందు నిర్ణయం
– కొత్త స్పాన్సర్ కోసం ప్రక్రియ షురూ



**ఢిల్లీ :** అనుకున్నదే అయింది! కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్'.. భారత క్రికెట్ జట్టుకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న 'డ్రీమ్ 11' సంస్థకు షాకిచ్చింది. ఆన్‌లైన్ ఫాంటసీ స్పోర్ట్స్, గ్యాంబ్లింగ్ వేదికలపై ప్రభుత్వం నిషేధం విధించిన నేపథ్యంలో డ్రీమ్ 11తో తమ బంధాన్ని తెంచుకుంటున్నట్టు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధికారికంగా తెలిపింది. 2023లో మూడేండ్ల కాలానికి గాను బీసీసీఐతో రూ. 358 కోట్ల ఒప్పందాన్ని కుదుర్చుకున్న డ్రీమ్ 11.. ఇకపై స్పాన్సర్‌గా వ్యవహరించదు. మరికొద్దిరోజుల్లో ప్రతిష్టాత్మక ఆసియా కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీసీఐ ఈ అనూహ్య నిర్ణయం తీసుకోవడం గమనార్హం. డ్రీమ్ 11 ఒప్పందం రద్దుతో ఐపీఎల్‌లో ఫాంటసీ స్పోర్ట్స్ పార్ట్‌నర్‌గా ఉన్న 'మై 11 సర్కిల్'కూ తిప్పలు తప్పేలా లేవు. మై 11 సర్కిల్ ఐదేండ్ల కాలానికి గాను బీసీసీఐతో రూ. 625 కోట్ల ఒప్పందాన్ని కుదుర్చుకున్న విషయం విదితమే.కొనసాగలేం: సైకియా డ్రీమ్ 11తో ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్టు బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా సోమవారం ఒక వార్తా ఛానెల్‌తో మాట్లాడుతూ వెల్లడించారు. ఆయన స్పందిస్తూ.. 'మా వైఖరి సుస్పష్టంగా ఉంది. ప్రభుత్వ నిబంధనలు అమల్లో ఉన్నందున డ్రీమ్ 11తో గానీ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీతో మేం ఎలాంటి స్పాన్సర్‌షిప్ సంబంధాలనూ కొనసాగించబోము. కొత్త స్పాన్సర్ల కోసం ప్రక్రియ మొదలైంది. అది పూర్తికాగానే మీడియాకు వివరాలు వెల్లడిస్తాం' అని చెప్పారు.'ఆసియా'కు స్పాన్సర్ లేకుండానే.మరో రెండు వారాల్లో యూఏఈ వేదికగా జరుగబోయే ఆసియా కప్‌నకు ముందు డ్రీమ్ 11తో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న బీసీసీఐ.. ఆ టోర్నీలో ప్రధాన స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనున్నట్టు తెలుస్తున్నది. ఇంత తక్కువ వ్యవధిలో కొత్త స్పాన్సర్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై బీసీసీఐ సైతం అనాసక్తిగా ఉన్నట్టు సమాచారం. సైకియా సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే టీమ్‌ఇండియా స్పాన్సర్‌షిప్‌ను దక్కించుకోవడానికి ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ 'టొయొటా' ఆసక్తి చూపిస్తున్నట్టు బోర్డు వర్గాల వినికిడి. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

# దులీప్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల



బెంగళూరు : భారత క్రికెట్‌లో దేశవాళీ సీజన్ ఆరంభానికి ముహూర్తం కుదిరింది. ఈనెల 28 నుంచి ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీ మొదలుకానుంది. బెంగళూరు వేదికగా ఆరుజట్లతో జరుగబోయే ఈ టోర్నీ ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 15 వరకు జరుగనుంది. ఆగస్టు 28–31 మధ్య నార్త్ జోన్, ఈస్ట్ జోన్ మధ్య తొలి క్వార్టర్స్ జరుగనుండగా అదే తేదీల్లో సెంట్రల్ జోన్, నార్త్ ఈస్ట్ జోన్ తలపడనున్నాయి.సెప్టెంబర్ 4 నుంచి 7 దాకా సెమీస్ మ్యాచ్‌లు జరుగనుండగా 11 నుంచి ఫైనల్ మొదలవనుంది. సౌత్ జోన్, వెస్ట్ జోన్ నేరుగా సెమీస్ బెర్తులను ఖాయం చేసుకోగా మిగిలిన బెర్తుల కోసం నాలుగు జట్లు హోరాహోరీగా తలపడనున్నాయి. సౌత్ జోన్‌కు హైదరాబాదీ తిలక్ వర్మ సారథిగా వ్యవహరించనున్నాడు

# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఫిక్స్
## రో-కో రీఎంట్రీ ఆ ఇద్దరికి మొండిచేయి.



సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ 2025లో టీం ఇండియా పాల్గొంటుంది. ఈ టోర్నమెంట్ తర్వాత, భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించాల్సి ఉంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి భారత జట్టులో భాగం కాని సీనియర్ ఆటగాళ్ళు ఈ పర్యటనలో తిరిగి రావొచ్చు. ఇటువంటి పరిస్థితిలో, అభిమానులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జంటను మళ్ళీ మైదానంలో కలిసి ఆడటం చూడవచ్చు. ఈ సిరీస్‌కు ముందు టీమ్ ఇండియా జట్టు ఏ విధంగా ఉంటుందో చూద్దాం.ఆస్ట్రేలియా పర్య టనలో విరాట్–రోహిత్ రీఎంట్రీ. .అక్టోబర్‌లో టీం ఇండియా ఆస్ట్రేలియాకు వెళ్లాల్సి ఉంది. ఇంతలో, రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతుంది. ఈ సిరీస్‌లో సీనియర్ బ్యాట్స్‌మెన్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రావచ్చు. ఫిబ్రవరిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ ఇద్దరు ఆటగాళ్లు చివరిసారిగా కనిపించారు.టెస్ట్, టీ20 ఫార్మాట్ల నుంచి రిటైర్ అయిన తర్వాత, రోహిత్, విరాట్ మొత్తం దృష్టి వన్డే క్రికెట్ పైనే ఉంది. సెలెక్టర్లు ఆస్ట్రేలియాతో జరిగే 15 మంది సభ్యుల జట్టులో సీనియర్ బ్యాట్స్‌మెన్ ఇద్దరినీ చేర్చవచ్చు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా కనిపించవచ్చు.ఈ సిరీస్‌లో రోహిత్ అద్భుతంగా రాణించడం ద్వారా తన విమర్శకులకు తగిన సమాధానం ఇవ్వాలనుకుంటున్నాడు. అతని రిటైర్మెంట్ ప్రకటన కోసం ఎదురు చూస్తున్న వారికి స్ట్రాంక్ కౌంటర్ ఇచ్చే ఛాన్స్ కూడా ఉంది. రోహిత్ శర్మ ఇప్పటికే తనలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని, మరికొన్ని సంవత్సరాలు దేశానికి తోడ్పడాలని కోరుకుంటున్నానని చెప్పిన విషయం తెలిసిందే. బుమ్రా, హార్దిక్ తిరిగి రావచ్చు.ఆస్ట్రేలియాకు వెళ్లి వారిని ఓడించగలిగేది టీం ఇండియా మాత్రమే. కంగారూ జట్టుకు భారత్ ఎప్పుడూ గట్టి పోటీ ఇచ్చింది. ఇటువంటి పరిస్థితిలో, సెలెక్టర్లు తమ స్టార్ ఆటగాళ్లను తిరిగి రావాలని పిలుపునివ్వవచ్చు. హార్దిక్ పాండ్యా ఫిబ్రవరి నుంచి ఏ మ్యాచ్ ఆడలేదు. అతను తన కుటుంబంతో సెలవులు గడుపుతున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు అతన్ని ఎంపిక చేయవచ్చు.పాండ్యా తన బ్యాటింగ్, బౌలింగ్‌తో తన మ్యాజిక్ ని ఎప్పుడూ చూపిస్తూనే ఉంటుంటాడు. మరోవైపు, ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకరైన జస్ప్రీత్ బుమ్రా ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌ని నడిపించగలడు. అతని గణాంకాలు అద్భుతంగా ఉన్నాయి. బుమ్రా తన వన్డే కెరీర్ లో అత్యధిక వికెట్లు తీసిన జట్టు ఆస్ట్రేలియా. ఈ జట్టుతో జరిగిన 21 మ్యాచ్ లలో అతను 30 వికెట్లు పడగొట్టాడు.అయ్యర్, సంజుకి నిరాశ..స్టార్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌లో తిరిగి ఆడవచ్చు. నివేదిక ప్రకారం, అతని కోలుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. వన్డే సిరీస్‌లో అతను తిరిగి రావచ్చు. తిరిగి వచ్చిన తర్వాత, సంజు శాంసన్‌కు భారీ షాక్ తగలవచ్చు. పంత్ ఎంపిక తర్వాత, ఈ పర్యటనకు అతన్ని ఎంపిక చేయడం సాధ్యం కాదని అనిపిస్తుంది.వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లీ టీమ్ ఇండియాలో భాగమైతే, మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్‌ను తొలగించే అవకాశం ఉంది. ఎందుకంటే కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు ఇప్పటికే మిడిల్ తమ స్థానాన్ని దక్కించుకున్నారు. జరిగే మ్యాచ్‌కు టీమిండియా ప్రాబబుల్ స్క్వాడ్: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా.

# భారత జట్టు తదుపరి కోచ్‌గా దాదా



భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ పదవి ఎల్లప్పుడూ చర్చనీయాంశమే. ప్రస్తుతం గౌతమ్ గంభీర్ ఈ బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తున్నప్పటికీ, భవిష్యత్తులో ఈ పదవిలో ఎవరు ఉంటారనే ఆసక్తికరమైన చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, భారత క్రికెట్‌ను కొత్త పుంతలు తొక్కించిన మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే, గంభీర్ పదవీకాలం ముగిసేలోపే గంగూలీని తీసుకువస్తారా? మధ్యలో మార్పులు జరిగే అవకాశాలు ఎంతవరకు ఉన్నాయి? అనే ప్రశ్నలు ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తిని.

గౌతమ్ గంభీర్: ప్రస్తుత కోచ్, ఎదురవుతున్న సవాళ్లు..గౌతమ్ గంభీర్ ప్రస్తుతం భారత జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్నారు. ఆయన కోచింగ్‌లో జట్టు మంచి ప్రదర్శన కనబరుస్తున్నప్పటికీ, కొన్ని కీలకమైన సిరీస్‌లలో ఎదురైన ఓటములపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లలో భారత్ ఓటమిని చవిచూడడం, స్వదేశంలో కూడా కొన్ని సవాళ్లను ఎదుర్కోవడం గంభీర్ కోచింగ్ శైలిపై కొంత ఒత్తిడిని పెంచింది. అయితే, ఆయన కోచింగ్‌లో టీమిండియా వంటి విజయాలు కూడా ఉన్నాయి. ఆటగాళ్లతో ముక్కుసూటిగా వ్యవహరించడం, పారదర్శకంగా ఉండడం వంటి లక్షణాలు గంభీర్‌కు ప్లస్ పాయింట్లు. అయితే, అంతర్జాతీయ జట్టుకు కోచ్‌గా ఉండటం ఐపీఎల్ ఫ్రాంచైజీకి మెంటార్‌గా ఉండటం కంటే చాలా భిన్నమైనదని, ఇది నిరంతరం ఒత్తిడితో కూడుకున్నదని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.సౌరవ్ గంగూలీ: కోచింగ్ రంగంలో కొత్త ఇన్నింగ్స్..

# టారిఫ్‌ల ప్రభావం తగ్గొచ్చు భారత్-అమెరికా వాణిజ్య చర్చలు సఫలం కావచ్చు




భారత్–అమెరికా మధ్య వాణిజ్య ప్రతినిధుల చర్చలు సఫలం కాగలవన్న ఆశాభావాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా వ్యక్తం చేశారు. రష్యా నుంచి పెద్ద ఎత్తున ముడి చమురు కొను గోళ్లకు గాను దేశీయ ఎగుమతులపై 25 శాతం జరిమానాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. బుధవారం నుంచే ఇవి అమల్లోకి రానున్నాయి. దీంతో అగ్రరాజ్యంలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై సుంకాల భారం 50 శాతానికి చేరబోతున్నది. ఇప్పటికే ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం ఆలస్యానికిగాను వేసిన 25 శాతం టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి మరి. ఈ క్రమంలోనే ఇరు దేశాల నడుమ వాణిజ్య ఒప్పందం కుదురుతుందన్న ఆకాంక్షను సోమవారం ఇక్కడ ఫిక్కి, ఐబీఏ (ఫిబక్) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ కనబర్చారు. వాణిజ్య చర్చలు సఫలమైతే భారత ఆర్థిక వ్యవస్థపై టారిఫ్‌ల ప్రభావం తగ్గొచ్చన్న విశ్వాసాన్ని వెలిబుచ్చారు. అమెరికా టారిఫ్‌లు భారత్‌పై 50 శాతానికి పెరిగితే వస్త్ర, రొయ్యల ఎగుమతులు ఖరీదెక్కనున్నాయి. ఇదే జరిగితే దేశంలో ఆయా రంగాలపై ఆధారపడ్డ వ్యాపారాలు, పరిశ్రమలు, ఉద్యోగులు, రైతులు ఇబ్బందుల్లో పడ్డట్టేనన్న ఆందోళనలు కనిపిస్తున్నాయి.ద్రవ్య విధానంపై..దేశంలో ద్రవ్యోల్బణం, జీడీపీ వృద్ధిరేటు రెండింటిపైనా ఆర్బీఐ దృష్టి పెడుతుందని, వాటికి అనుగుణంగానే తమ ద్రవ్య విధానం కొనసాగుతుందని ఈ సందర్భంగా మల్హోత్రా స్పష్టం చేశారు. ఈ ఏడాది మొదలు ద్రవ్య సమీక్షల్లో కీలక వడ్డీరేటైన రెపో రేటును ఆర్బీఐ క్రమేణా తగ్గిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. జరుగగా.. మూడింటిలో 1 శాతం రెపో రేటు దిగింది. ఈ నెల సమీక్షలో మాత్రం యథాతథంగానే ఉంచింది. ఈ నేపథ్యంలో ఇక రాబోయే ద్రవ్య సమీక్షల్లో కేవలం జీడీపీ బలోపేతంపైనేగాక, ధరల అదుపు కోణంలోనూ ఆలోచించి నిర్ణయాలుంటాయని ఆర్బీఐ గవర్నర్ స్పష్టం చేశారు. అమెరికా టారిఫ్‌లు, అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులకుతోడు ద్రవ్యోల్బణం అంశాలూ ఆర్బీఐ ముందు కీలకంగా ఉన్నాయంటున్నారు.పెట్టుబడులకు కలిసి..వృద్ధి లక్ష్యాలను ఆర్బీఐ విస్మరించట్లేదన్న మల్హోత్రా.. టారిఫ్‌లు, భౌగోళిక–రాజకీయ ఆందోళనల నుంచి సవాళ్లు ఎదురవుతున్న దృష్ట్యా కార్పొరేట్లు, బ్యాంకులు కలిసి పెట్టుబడులకు ఊతమివ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశ ఆర్థికాభివృద్ధికున్న అవకాశాలను వదులుకోలేమని, ఆర్థిక విస్తరణకున్న అన్ని మార్గాలనూ మరింత పెంచుకోవాలని సూచించారు. అందుకే బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లు, కార్పొరేట్ల పనితీరు అత్యుత్తమంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఆయా రంగాల్లో పెట్టుబడులకు దన్నుగా నిలవాలని చెప్పారు. క్రెడిట్ డిమాండ్ తగ్గింది: శెట్టికార్పొరేట్ల నుంచి రుణాల డిమాండ్ తగ్గిందని ప్రభుత్వ రంగ ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి అన్నారు. నేడు మెజారిటీ కార్పొరేట్ సంస్థలు ప్రైవేట్ క్రెడిట్‌పట్ల ఆసక్తి చూపిస్తున్నాయని, నిధుల సమీకరణ కోసం క్యాపిటల్ మార్కెట్లలోకి ప్రవేశిస్తున్నాయని చెప్పారు. దీంతో దేశ వృద్ధి లక్ష్యాల సాధన కోసం పెద్ద ఎత్తున వచ్చే పెట్టుబడులకు దన్నుగా నిలవడానికి బ్యాంకు లు చూస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే బ్యాంకుల పైనున్న కొన్ని రకాల ఆంక్షలు తొలగిపోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే ఇందుకు ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా సానుకూలంగా స్పందించారు.ఏఐతో బ్యాంకింగ్‌కు కొత్త రూపు భారతీయ బ్యాంకింగ్ రంగం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లేదా ఏఐ)తో కొత్తరూపును సంతరించుకోగలదని ఓ నివేదిక అభిప్రాయపడింది. ఉద్యోగాలపై ఏఐ ప్రభావంపట్ల ఆందోళనలు కనిపిస్తున్న వేళ ఇదిప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని దక్కించుకుంటున్నది. కాగా, బ్యాంకులు ఏఐని అందిపుచ్చుకుంటే ఎన్నో లాభాలను పొందగలవని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) ఈ రిపోర్టులో పేర్కొన్నది. గడిచిన దశాబ్ద కాలంలో బ్యాంకులు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై చేసే ఖర్చులు ఐదింతలు పెరిగాయని, ఉత్పత్తిలో అందుకు ఒనగూరిన లాభం మాత్రం 1 శాతమేనని గుర్తుచేసింది. అయితే ఏఐతో ఈ తరహా నష్టాలను అధిగమించవచ్చని చెప్పింది. నిజానికి ఇప్పటికే అనేక బ్యాంకులు ఏఐ సాధనాలు వినియోగిస్తున్నాయని తెలిపింది.

# కోలుకున్న స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్ ౩౨౯, నిఫ్టీ ౯౭ పాయింట్ల లాభం



దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి లాభాల్లోకి వచ్చాయి. ఐటీ, వాహన రంగ షేర్లలో ర్యాలీకి తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల స్పందన మరింత ముందుకు నడిపించాయి. వచ్చే సమీక్షలోనే వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలున్నాయని అమెరికా ఫెడరల్ రిజర్వు చీఫ్ వ్యాఖ్యలు సూచీలకు ఆక్సిజన్‌లా పనిచేశాయి. ఒక దశలో 500 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 329.06 పాయింట్లు అందుకొని 81,635.91 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 97.65 పాయింట్లు అందుకొని 24,967.75 వద్ద ముగిసింది. వచ్చే నెల సమీక్షలోనే యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.ఐటీ షేర్ల దూకుడు ఐటీ రంగ షేర్లు కదంతొక్కాయి. దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ షేరు 3.03 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు టీసీఎస్ 2.85 శాతం, హెచ్‌సీఎల్ టెక్నాలజీ 2.6 శాతం, టెక్ మహీంద్రా 1.32 శాతం చొప్పున అధికమయ్యాయి. టాటా మోటర్స్, టైటాన్, సన్‌ఫార్మా, మారుతి, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్, ఐటీసీ, రిలయన్స్, ఎన్‌టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ, ట్రెంట్, ఎటర్నల్, హెచ్‌యూఎల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ బీఈఎల్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ బ్యాంక్, భారతీ దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, అదానీపోర్ట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే ఐటీ రంగ సూచీ అత్యధికంగా 2.35 శాతం లాభపడగా, టెక్నాలజీ 1.67 శాతం, వాహన, కన్స్యూమర్ డ్యూరబుల్ షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. కానీ, క్యాపిటల్ గూడ్స్, టెలికం, ఇండస్ట్రీయల్స్, ఆర్థిక సేవల రంగ షేర్లు నష్టపోయాయినష్టపోయాయి.

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ మెగా డీల్




2.65 లక్షల చ.అ ఆఫీస్ స్పేస్ లీజుకు తీసుకున్న టెక్ దిగ్గజంనెలకు రూ.5.4 కోట్ల అద్దెఅమెరికా టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్.. హైదరాబాద్‌లో వ్యాపార కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది. ఇందుకోసం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఫీనిక్స్ సెంటారస్ బిల్డింగ్‌లో 2.65 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని (ఆఫీస్ స్పేస్) లీజుకు తీసుకుంది. హైదరాబాద్‌లోని ఆఫీస్ స్పేస్ మార్కెట్లో ఇప్పటివరకు కుదిరిన అతిపెద్ద లీజు ఒప్పందాల్లో ఇదొకటి. రియల్ ఎస్టేట్ డేటా ప్లాట్‌ఫామ్ ప్రాప్‌స్టాక్ ప్రకారం.. వర్క్‌స్పేస్ నిర్వహణదారు టేబుల్ స్పేస్ టెక్నాలజీస్ నుంచి ఫీనిక్స్ సెంటార్‌సలోని 3,4 అంతస్థులను మైక్రోసాఫ్ట్ ఇండియా ఐదేళ్ల కాలానికి లీజుకు తీసుకుంది. ఈ జూలై 1 నుంచి ఒప్పందం అమలులోకి వచ్చింది. చదరపు అడుగుకు రూ.67 చొప్పున మొత్తం స్థలానికి మైక్రోసాఫ్ట్ నెలకు రూ.1.77 కోట్ల కనీస అద్దె, నిర్వహణ వ్యయాలు, ఇతర చార్జీలు కలిపి మొత్తం రూ.5.4 కోట్లు చెల్లించనుంది. ఏటా అద్దె 4.8 శాతం పెరగనుంది. అంతేకాదు, సెక్యూరిటీ డిపాజిట్ కింద మైక్రోసాఫ్ట్ రూ.42.15 కోట్లు జమ చేసినట్లు ప్రాప్‌స్టాక్ తెలిపింది. వాస్తవానికి టేబుల్ స్పేస్ టెక్నాలజీస్ ఈ స్థలాన్ని బిల్డింగ్ యజమాన్య సంస్థ ఫీనిక్స్ టెక్ జోన్ నుంచి లీజుకు తీసుకుంది.1998 నుంచి నగరంలో సంస్థ కార్యకలాపాలు: మైక్రోసాఫ్ట్ ఇండియాలో తన తొలి ఆర్ అండ్ డీ సెంటర్‌ను హైదరాబాద్‌లో 1998లో ఏర్పాటు చేసింది. అమెరికా వెలుపల కంపెనీ నిర్వహిస్తోన్న అతిపెద్ద ఆర్ అండ్ డీ సెంటర్ ఇదే. గచ్చిబౌలిలోని కంపెనీ క్యాంపస్ ప్రస్తుతం ఇంజనీరింగ్, కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ సేవలపై దృష్టి సారిస్తోంది. ఫీనిక్స్ సెంటార్‌సలోని క్యాంపస్ మరిన్ని ఆర్ అండ్ డీ బృందాలు, టెక్నాలజీ విభాగాలకు నెలవు కానుంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, పుణె, నోయిడాల్లోనూ మైక్రోసాఫ్ట్ కార్యకలాపాలు సాగిస్తోంది.ఆఫీస్‌అంతస్థులను మైక్రోసాఫ్ట్ ఇండియా ఐదేళ్ల కాలానికి లీజుకు అమలులోకి వచ్చింది. చదరపు అడుగుకు రూ.67 చొప్పున మొత్తం స్థలానికి మైక్రోసాఫ్ట్ నెలకు రూ.1.77 కోట్ల కనీస అద్దె, నిర్వహణ వ్యయాలు, ఇతర చార్జీలు కలిపి మొత్తం రూ.5.4 కోట్లు చెల్లించనుంది. ఏటా అద్దె 4.8 శాతం పెరగనుంది. స్పేస్‌కు హైదరాబాద్ అడ్డా: భారత్‌లో ప్రీమియం, ఏ గ్రేడ్ ఆఫీస్ స్పేస్ అడ్డాల్లో హైదరాబాద్ ఒకటి. పలు అంతర్జాతీయ టెక్నాలజీ, ఆర్థిక సేవల కంపెనీల కార్యాలయాలతో పాటు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు నెలవుగా మారింది నగరం. ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టింగ్ సేవల కంపెనీ నైట్‌ఫ్రాంక్ డేటా ప్రకారం.. 2023–24 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్‌లో కోటి చదరపు అడుగుల కార్యాలయ స్థలం లీజు ఒప్పందాలు కుదిరాయి. అందులో టెక్నాలజీ దిగ్గజ కంపెనీలదే అధిక వాటా అని నైట్‌ఫ్రాంక్ పేర్కొంది.

## భార్యని వదిలేసి ప్రియురాలితో చెట్టాపట్టాల్ స్టార్ హీరో

కోలీవుడ్ స్టార్ హీరో రవి మోహన్ అలియాస్ జయం రవి రీసెంట్‌గా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం (ఆగస్టు 25) సింగర్ కెన్నీషాతో కలిసి తిరుమలకు వెళ్లి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో దర్శనానికి హాజరైన వీరి ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అయితే భార్య ఆర్తితో విడాకుల వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో కెన్నీషాతో కలిసి రవి మోహన్ పదే పదే పబ్లిక్‌లో కనిపించడం, వివాహ వేడుకలు, ఈవెంట్లతో పాటు ఆలయాలకు కూడా కలిసే రావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ఇప్పుడు తిరుమల పర్యటనతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది.ప్రస్తుతం ప్రేమలో ఉన్న ఈ జంట త్వరలో పెళ్లి చేసుకునే అవకాశం ఉంది. అయితే కెన్నీషాతో కలిసి జయం రవి ఇలా తిరుమలలో కనిపించే సరికి నెటిజన్స్ అతనిని దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ఆమెని వివాహం చేసుకునేందుకే భార్యకి విడాకులు ఇచ్చావా అని తిట్టిపోస్తున్నారు. మరోవైపు జయం రవి నిర్మాణ రంగంలోకి ప్రవేశిస్తున్నారు. రవి మోహన్ స్టూడియోస్‌ను చెన్నైలో ప్రారంభిస్తున్న సందర్భంగా తన ప్రియురాలు






కెనీషాతో జయం రవి తిరుమలను సందర్శించినట్లు సమాచారం.నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న జయం రవి ఇప్పుడు నిర్మాతగా కూడా సత్తా చాటేందుకు ప్రయత్నిస్తున్నాడు. అయితే జయం రవి%-%ఆర్తి మధ్య విడాకుల రచ్చ కొనసాగుతూనే ఉంది. ఇటీవల జయం రవి తన భార్యతో కలిసి జీవించలేనని కోర్టుకి వివరించగా, రవి భార్య తనకు రూ.50 లక్షల భరణం కావాలని కోరింది. కెన్నీషా వల్లే తమ వైవాహిక జీవితంలో సమస్యలు వచ్చాయని ఆర్తి ఆరోపిస్తుంది. నటుడు గణేష్ కుమార్తె వివాహంలో రవి, కెన్నీషా జంటగా కనిపించడంతో పాటు చేతులు పట్టుకొని కలియతిరిగారు. ఇదంతా చూస్తే మరి కొద్ది రోజులలో ఈ జంట పెళ్లి చేసుకోవడం ఖాయంగా కనిపిస్తుంది. ఇక ప్రస్తుతం జయం రవి రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. 'కరాటే బాబు' %-% గణేష్ కె బాబు దర్శకత్వంలో రూపొందుతుండగా, 'పరాశక్తి' %-% సుధా కొంగర దర్శకత్వంలో తెరకెక్కనుంది.

## విడుదల వాయిదా పడిన రవితేజ మాస్ జాతర

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర' శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రయూనిట్ మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకొని కారణాల వలన ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం ఎక్స్‌వేదికగా ప్రకటించింది.
నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన 'మాస్ జాతర' చిత్రం వాయిదా పడినట్లు తెలిపింది. పరిశ్రమలోని సమ్మెలు, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా పనులు ఇంకా పూర్తి కాలేదని.. ఈ సినిమా పూర్తయ్యాక భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల చేస్తామని చిత్రబృందం తెలిపింది.. అలాగే అతి త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని వెల్లడించింది. సినిమా ఆలస్యమైనా, ప్రేక్షకులకు పూర్తిస్థాయిలో వినోదం అందించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రంలో రవితేజ రైల్వే పోలీస్‌గా కనిపించబోతున్నాడు.



## కమర్షియల్ సినిమాల్లో వెయ్యి తప్పులున్నా పట్టించుకోరు: అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పరదా'. ఈ సినిమాకు ప్రవీణ్ కాండ్రేగులా దర్శకత్వం వహించగా ఆగష్టు 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. అయితే ఈ సినిమాపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విమర్శలపై తాజాగా స్పందించింది అనుపమ.'పరదా' సినిమా విజయోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ.. కమర్షియల్ సినిమాల్లో ఎన్ని తప్పులు ఉన్నా విమర్శకులతో పాటు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోరని, కానీ ప్రయోగాత్మక, నాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలను తెరకెక్కిస్తే అందులో వెయ్యి తప్పులు వెతుకుతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పరంగానే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఇలాంటి ధోరణులు కనిపిస్తుంటాయని తెలిపారు. కొత్తగా ఏదైనా ప్రయత్నిస్తే దానిని సగం మంది విమర్శిస్తుంటారని, అయితే తాము పడిన కష్టాన్ని గుర్తించి, ఇలాంటి కొత్త కథలను ప్రోత్సహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల కూడా మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు మంచి కథలను ఆదరిస్తారనే నమ్మకంతోనే ఈ సినిమా తీశామని, కానీ కొందరు మంచి కంటెంట్‌ను విస్మరించి తప్పులు వెతకడంపైనే దృష్టి సారిస్తున్నారని అన్నారు. ముఖం కనిపించని పాత్రలో నటించేందుకు ఒప్పుకున్న అనుపమ ధైర్యం గొప్పదని, ఈ సినిమాతో ఆమెకు జాతీయ అవార్డు రావాలని ఆకాంక్షించారు.



## విష్ణు ప్రియ అందాల తాండవం

టాలీవుడ్ గ్లామర్ క్వీన్‌ల జాబితాలో ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తుంది యాంకర్ విష్ణుప్రియ పోటీ ప్రపంచంలో ఇతరులను తట్టుకునేందుకు ప్రతీ సారి రకాల రకాల ఫొటోషూట్లతో కుర్రకారుకు గిలిగింతలు పెడుతూ ఉంటుంది. తాజాగా ఆగస్టు 25న చేసిన ఫోటో షూట్‌తో మరోసారి సోషల్ మీడియాలో అగ్గి రాజేసింది. బ్లాక్ అవుట్‌ఫిట్‌లో ఇచ్చిన డేర్ అండ్ డాషింగ్ పోజులతో తన గ్లామర్ టచ్‌ను మరోసారి చూపించింది.వీటిన చూసిన అభిమానులు ఫిదా అవుతున్నారు.బ్యూటీ విత్ కాన్ఫిడెన్స్‌గా, హాట్‌నెస్ విత్ స్టైల్‌గా విష్ణుప్రియ ఈ ఫోటో షూట్‌లో తన గ్లామర్ వైపు మరోసారి చూసేలా చేసింది.సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ పిక్స్‌కు కొద్ది గంటల్లోనే ఈ ఫోటోలు వైరల్‌గా మారి, లైక్స్ , కామెంట్స్, షేర్స్‌తో బీభత్సం సృష్టిస్తున్నాయి. మీరూ ఆ అందాలపై ఓ లుక్కేసి ఆస్వాదించండి మరి.



## ప్రేక్షకులు నవ్వుతూనే ఉంటారు


నాకు రొమాంటిక్ కామెడీ, స్పోర్ట్స్ డ్రామాలంటే ఇష్టం. మంచి స్పోర్ట్స్ డ్రామా, ఇన్స్పిరేషనల్ క్యారెక్టర్ వస్తే ఖచ్చితంగా చేస్తాను' అని నారా రోహిత్ అన్నారు. అయన హీరోగా నటించిన చిత్రం 'సుందరకాండ' వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ విలేకరులతో మాట్లాడారు. సుందరకాండ నా కం బ్యాక్ సినిమా అనుకోవాలి. 2022 లోనే ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ స్టార్ట్ చేశాము. డైరెక్టర్ వెంకటేష్ ఈ ఐడియా చెప్పినప్పుడు కంగారు పడ్డాను. ఆడియన్స్ ఎలా తీసుకుంటారో అనిపించింది. ఐతే అదే సమయంలో వచ్చిన బ్రో డాడీ సినిమా ఒక విండో ఓపెన్ చేసింది. ఆక్వాడ్ గా ఉండే పాయింట్ అందంగా డీల్ చేసిన సినిమా అది. ఆ స్టైల్ లో చేస్తే వర్క్ అవుతుందనిపించింది. వెంకటేష్ ఒక 30 సీన్స్ రాసుకుని వచ్చాడు. నాకు చాలా నచ్చాయి. అలా ప్రాజెక్ట్ స్టార్ట్ చేశాం. ఈ సినిమా చూస్తున్నంత సేపు ఆడియన్స్ ఫేస్ లో ఒక స్మైల్ ఉంటుంది. లైటర్ వెన్ లో చాలా లైవ్లీగా మంచి ఫన్ తో ఉంటుంది. వెంకటేష్ నాతో ఐదేళ్లుగా ట్రావెల్ అవుతున్నాడు. మేము ఈ సినిమా కోసం చాలా డిస్కస్ చేశాము. అవన్నీ కూడా మాకు చాలా హెల్ప్ అయ్యాయి. ఈ జనరేషన్ కి ఇది చాలా కొత్త కథ. క్యారెక్టర్ లో కొత్త ఎగ్జిట్ ఉంది. ఈ క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేశాను. సుందరకాండ చాలా క్లీన్ ఫిలిం. సీన్స్ ట్రీట్మెంట్ చాలా ఫ్రెష్ గా ఉంటుంది. క్యారెక్టర్



కి కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. 30 దాటినా కూడా కావలసిన క్వాలిటీస్ ఉన్న అమ్మాయి కోసం వెతకడం అనేది చాలా ఇంట్రెస్టింగ్. కాంప్లికేటెడ్ క్యారెక్టర్. ఆ కాంప్లికేషన్ నుంచే ఫన్ క్రియేట్ అవుతుంది. ఈ ప్రేమ కథలో ఉన్న కాన్ఫ్లిక్ట్ ఇప్పుడే చెప్పలేను. ఇందులో హీరో కావలసిన ఫైవ్ క్వాలిటీస్ అనేవి చాలా పెక్యులర్.అలా ప్రాజెక్ట్ స్టార్ట్ చేశాం. అవి మీరు స్క్రీన్ మీద చూడాలి. ఇందులో హీరో పడే సిచువేషన్ నుంచి సినిమా కామెడీ జనరేట్ అవుతుంది. ఈ సినిమా నా ప్రొడక్షన్ లోనే స్టార్ట్ చేశాను. సంతోష్ నా కజిన్. తను ఎప్పటి నుంచి ఒక మంచి ప్రాజెక్ట్ చేయాలనుకుంటున్నారు. ఈ ప్రాజెక్టుకు జాయిన్ అయ్యారు. గౌతమ్ రాకేష్.. వెంకీ చెప్పిన కథ నచ్చి జాయిన్ అయ్యారు. స్టోరీ కారణంగానే నలుగురం జాయిన్ అయ్యాం. ఇందులో సిరి క్యామియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. తను నా లక్కీ చార్మ్ అనుకుంటున్నాను. భైరవం డీసెంట్ హిట్. ఈ సినిమా కూడా ఖచ్చితంగా మంచి విజయాన్ని అందుకుంటుందనే నమ్మకం ఉంది. లియాన్ జేమ్స్ వండర్ఫుల్ పర్సన్. టెరిఫిక్ సాంగ్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చాడు. సినిమా చూసిన తర్వాత పాటలు మరింత కనెక్ట్ అవుతాయి. ఇందులో డియర్ ఐరా నా ఫేవరెట్ సాంగ్. నాకు రొమాంటిక్ కామెడీస్, అలాగే స్పోర్ట్స్ డ్రామాలు ఇష్టం. మంచి స్పోర్ట్స్ డ్రామా, ఇన్స్పిరేషనల్ క్యారెక్టర్ వస్తే ఖచ్చితంగా చేస్తాను. వెంకటేష్ తోనే మరో సినిమా చేయాలనుకుంటున్నా. దీనికి ముందు ఒక కథ రాసుకున్నాము. అది కచ్చితంగా చేయాలి. మంచి లవ్ స్టోరీ.

## అల్లు అర్జున్ సినిమా మేటర్ లీక్ చేసిన బన్నీ వాసు

పుష్ప 2' వంటి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేసే తదుపరి సినిమాలపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తొలుత త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాలని భావించిన బన్నీ, చివరికి డైరెక్టర్ అట్లీతో కలిసి భారీ బడ్జెట్ చిత్రం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం '6' అనే వర్కింగ్ టైటిల్‌తో సైలెంట్‌గా సెట్స్‌పైకి వెళ్లి షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రాజెక్ట్‌తో సంబంధం లేకపోయి నప్పటికీ, బన్నీకి సన్నిహితుడైన నిర్మాత బన్నీ వాసు ఈ సినిమా నిర్మాణ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. తాజాగా బన్నీ వాసు ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. టాలీవుడ్ సినీ వర్కర్స్ సమ్మె కారణంగా చిత్రబృందం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా అన్ని తెలుగు సినిమాల షూటింగ్స్ ఆపేయాల్సి వచ్చింది. వర్కర్స్ అసోసియేషన్స్ అన్ని రాష్ట్రాల్లో ఒకే సమాఖ్యకు చెందినవిగా ఉండటంతో, ముంబైలోనూ మా టీమ్ కొన్ని సందర్భాల్లో షూటింగ్ ఆపాల్సి వచ్చింది. ప్రతి రోజు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ఈ చిత్రానికి ఈ తరహా బ్రేక్స్ ఎంతో నష్టాన్ని కలిగించాయి. విదేశాల నుంచి వచ్చిన టెక్నీషియన్లకు పని లేకున్నా రోజువారీగా పే చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది," అన్నారు."ఇది సన్ పిక్చర్స్ ప్రాజెక్ట్ కావడంతో, వారితో నాన్-డిస్‌క్లోజర్ అగ్రిమెం ట్ ఉంది. ఏదైనా సమాచారం బయట పెట్టాలంటే వారు అనుమతించాలి. అందుకే మేమంతా ఇప్పుడు మౌనంగా ఉండాల్సి వస్తోంది," అని నవ్వుతూ చెప్పారు. ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె నటించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. అలాగే, 'అవతార్', 'డ్యూన్', 'బార్బీ వంటి హాలీవుడ్ బిగ్‌బడ్జెట్ చిత్రాలకు పని చేసిన కన్నెక్ట్ మాబ్




సీన్ అనే ప్రముఖ టెక్నికల్ టీమ్ కూడా ఈ చిత్రానికి పని చేస్తోంది. ప్రస్తుతం ముంబైలో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ భారీ ప్రాజెక్ట్ కి సంబంధించి త్వరలోనే అధికారిక టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల కానుందని అంచనా. ఇక 'పుష్ప 2' హైప్ తర్వాత వస్తున్న సినిమా కావటంతో బన్నీ ఫ్యాన్స్‌కి ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.

## రష్మిక ఏం జరుగుతుంది లిరికల్ వీడియో వచ్చేసింది




రష్మిక మందన్న దీక్షిత్ షెట్టి జంటగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ది గర్ల్‌ఫ్రెండ్ గీతా ఆర్ట్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్‌మెంట్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన నదివే అనే సాంగ్ మంచి ఆదరణ దక్కించుకోగా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ఎదుటకు రానుంది.ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మంగళవారం ఈ చిత్రం నుంచి ఏం జరుగుతోంది అంటూ సాగే పాటను విడుదల చేశారు. రాకేందు మౌళి ఈ పాటకు సాహిత్యం అందించగా హేషమ్ అబ్దుల్ వాహాబ్ సంగీతంలో చిన్మయి శ్రీపాద ఆలపించింది. పాట వింటున్నంత సేపు మెలోడియస్‌గా సాగుతూ ఆకట్టుకునేలా ఉంది. ఇంతకుముందు వచ్చిన నదివే పాట మాదిరి ఈ గీతం కూడా చార్ట్‌బస్టర్‌లో నిలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com